

PRGI: APTEL/25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక




సంపుటి : 02 సంచిక : 330 శనివారం ఆగస్టు 15, 2026 పేజీలు : 4 వెల : 2/-

## డేటా సెంటర్లకు నీటి సరఫరాపై అది దుష్ప్రచారం మాత్రమే: సీఎం చంద్రబాబు

- పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని చంద్రబాబు ఆదేశం
- లోటు వర్షపాతం దృష్ట్యా నీటిని పొదుపుగా వాడాలని అధికారులకు స్పష్టం
- పోలవరం, వెలిగొండ సహా 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని సూచన
- అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టుకు నీరిచ్చే అంశంపై అధ్యయనం చేయాలని ఆదేశం



రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్లకు భారీగా నీటిని కేటాయిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. అది కేవలం దుష్ప్రచారమేనని, డేటా సెంటర్ల పూర్తిస్థాయి అవసరాలకు కేవలం 3.5 టీఎంసీల నీరు మాత్రమే సరిపోతుందని స్పష్టం చేశారు. ఈ వాస్తవాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అపోహలను తొలగించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నెలకొన్న లోటు వర్షపాతం పరిస్థితుల దృష్ట్యా, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకే ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. నేడు సచివాలయంలో జలవనరుల శాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వాటర్ మూవ్‌మెంట్ ప్లాన్‌కు అనుగుణంగానే నీటి నిర్వహణ చేపట్టాలని, రిజర్వాయర్లు, చెరువుల్లోని నీటి నిల్వలతో పాటు భూగర్భ జలాలను అత్యంత సమర్థంగా వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం సూచించారు. ఈ సందర్భంగా పోలవరం, వెలిగొండ ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. పోలవరం ప్రాజెక్టులో ఇప్పటివరకు 89.9 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. ఇటీవల గోదావరికి 14 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా కొనసాగించామని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం, ప్రాజెక్టు సమీపంలోని గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల మనోభావాలను గౌరవించాలని ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి విశాఖపట్నం వరకు ఎడమ కాలువ పనులను పూర్తి చేయాలని గడువు విధించారు. పోలవరం కుడి, ఎడమ కాలువలకు మంచి పేర్లను సూచించాలని కోరారు. ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రస్తుత సీజన్‌లో ఆరుతడి పంటలు సాగు చేయవద్దని రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. భూగర్భ జలాలు పెంచేందుకు 'జలధార–జలహారతి' కార్యక్రమాలను కొనసాగించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రాధాన్యతగా గుర్తించిన 36 ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడంతో పాటు, నిర్వాసితుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా, అన్నమయ్య ప్రాజెక్టు దిగువన ఉన్న ఆయకట్టుకు నీరందించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.



# వారసుడికి.. ఇదే సమయమా!

- లోకేశ్‌కు బాధ్యతలు అప్పగించేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారా?
- డిప్యూటీ సీఎం డిమాండ్ల వెనుక అంతరార్థం ఏమిటి..
- ఇదే మంచి తరుణమని భావిస్తున్నారా...
- జనసేనాని మనసులో ఏముంది?
- పవన్ సీఎం అంటూ జోరుగా ప్రచారం
- టీడీపీ, జనసేనల మధ్య సోషల్ మీడియాలో వార్

అమరావతి : తన వారసుడికి పట్టాభిషేకం చేయాలని ఏ నాయకుడికి ఉండదు.. అందులో ముఖ్యమంత్రి చంద్రబాబు అతీతుడు కాదు. ఇప్పుడు దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందాన.. లోకేశ్‌ను 'హైలెట్' చేయడానికి చంద్రబాబుకు ఇదే కీలక సమయం. తనకు వయస్సు అయిపోతోంది. వచ్చే ఎన్నికల నాటికి మళ్లీ ఆయన ఫామ్‌లో ఉంటారా.. వయస్సు సహకరిస్తుందా? అన్నది చెప్పడం కష్టమే. అందువల్లే.. వారుసుడికి పట్టాభిషేకం చేయడం కోసం అన్ని మార్గాలూ వెతకవడంలో తప్పులేదు. యూపీఏ పదేళ్ల పాటు అధికారంలో ఉన్నా.. సోనియాగాంధీ చేసిన తప్పిదం ఇప్పుడు కొంప ముంచింది. రాహుల్‌గాంధీని కనీసం కేంద్ర మంత్రిగా కూడా చేయలేదు. పరిపాలన అనుభవం లేకుండా రాహుల్‌ను సోనియా తయారు చేశారన్న విమర్శ ఉంది. ఇప్పుడు లోకేశ్ విషయంలో చంద్రబాబు కూడా సోనియా గాంధీలా తప్పు చేస్తారా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో చంద్రబాబు కోసం తెలిసిన వారెవరైనా అటువంటి తప్పు చేస్తారని అనుకోరు. ఇప్పుడు టీడీపీ రాజకీయంగా చాలా మంచి స్థితిలో ఉంది. పటిష్టమైన అధికార బలం, అలాగే లోకేశ్‌ను వారసుడిగా ప్రకటించాలనే డిమాండ్ వెల్లువెత్తుతోంది. పార్టీలో మెజార్టీ నాయకులు కోరుకున్నప్పుడే పట్టాభిషేకం చేస్తే బాగుంటుంది. అలా కాకుండా తాము కోరుకున్నప్పుడు జరగాలంటే, పరిస్థితులు సహకరించకపోవచ్చనే చర్చ టీడీపీలో సాగుతోంది.

### ఇదే సమయం..

టీడీపీలో చంద్రబాబు తర్వాత స్థానం లోకేశ్‌దే. బాలకృష్ణకు ఆ స్థాయి లేదు. ఏదో ఒకరోజు లోకేశ్‌కు బాధ్యతలు అప్పగించిక తప్పదని, ఇప్పుడే ఆ పని ఎందుకు చేయకూడదనేది టీడీపీలో కొంతమంది నాయకుల వాదన. ఇప్పుడు కాకపోతే, భవిష్యత్‌లో ఏమవుతుందో చెప్పలేమని వారు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వయసు పైబడుతున్న నేపథ్యంలో ఆయన వారసుడ్కైన లోకేశ్‌ను రాజకీయ వారసుడిగా ప్రకటించాలనే డిమాండ్లు ఇటీవల కాలంలో వెల్లువెత్తుతున్నాయి. లోకేశ్‌ను డిప్యూటీ సీఎంగా చేయాలనే డిమాండ్లు రావడం అందులో భాగంగానే చూడాలి. ప్రస్తుతం అనధికారికంగా టీడీపీలోనూ, కూటమి ప్రభుత్వంలోనూ లోకేశ్ మాటే చెల్లుబాటు అవుతోందన్నది వాస్తవం. చంద్రబాబునాయుడు పేరుకే ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడనే గానీ.. పెత్తనం అంతా లోకేశ్‌దే అని బహిరంగంగానే వినిపిస్తోంది. కానీ.. దావోస్‌లో చంద్రబాబు వ్యాఖ్యలు కాస్త ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. "వ్యాపారం అయితే లోకేశ్‌కు చాలా తేలికైన పని. కానీ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో లోకేశ్ రాజకీయాల్లోకి వచ్చారు. అందులో సంతృప్తి పొందుతున్నారు. ఇందులో వారసత్వం అంటూ ఏమీ లేదు. వ్యాపారం, సినిమా, రాజకీయం, కుటుంబం..ఏ రంగమైనా వారసత్వం అనేది మిథ్య" అని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

## జనసేనాని పరిస్థితి ఏమిటీ?

టీడీపీ నుంచి లోకేశ్ డిప్యూటీ సీఎం అన్న డిమాండ్ తెరపైకి వస్తే... జనసైనికులు కూడా దీటుగా స్పందిస్తున్నారు. పవన్ సీఎం అంటూ సోషల్ మీడియా వేదికగా యుద్ధం చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ కూడా పవన్‌ను కలుపుకొని.. సీఎం రేసులో ముందుకు తేవాలని ఆలోచన చేస్తున్నట్లు వినిస్తోంది. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావడం ఎలా సాధ్యమన్న వాదనలూ ఉన్నాయి. వాస్తవానికి తెలుగుదేశం పార్టీ మంచి మెజారిటీతో ఉంది. చీలిపోవడానికి సిద్ధంగా లేదు. చంద్రబాబు ఉన్నా లేకున్నా ఆ పార్టీకి బలమైన పునాదులు ఉన్నాయి. మరోపక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా బలంగానే ఉంది. ఇప్పుడు ఏదో కొంత మంది పార్టీ మారడం అన్నది జస్ట్ టైమ్ గ్యాప్ తప్ప మరేమీ కాదు. అటు నుంచి ఇటు, ఇటు నుంచి అటు వెళ్లడం రావడం అన్నది కామన్. పవన్ సీఎం కావాలంటే కనీసం వంద మందికి పైగా ఎమ్మెల్యేల మద్దతు ఉండాలి. అది ఏ విధంగా సాధ్యం? 2029 ఎన్నికల ముందు అయితే సాధ్యం కాదు. 2029 ఎన్నికలకు ఒంటరిగా పోటీకి వెళ్తే సాధ్యమా అన్నది అనుమానం.



## జాతినుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

- ఉగ్రవాదులకు 'ఆపరేషన్ సిందూర్' గట్టి సందేశం పంపిందన్న ముర్ము
- పరీక్షల విధానంలో పారదర్శకతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ
- గడిచిన పదేళ్లలో 25 కోట్లకు పైగా ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని వెల్లడి

..2లో.

## 58 ఆధునిక అగ్నిమాపక వాహనాలను ప్రారంభించిన సీఎం

- రూ.40 కోట్ల విలువైన 58 అధునాతన ఫైర్ వాహనాలకు జెండా ఊపిన సీఎం చంద్రబాబు
- వీటిలో ఫైర్ ఫైటింగ్ వాహనాలు, వాటర్ బౌజర్లు, క్విక్ రెస్పాన్స్ వెహికల్స్ ఉన్నాయి
- మూడు దశల ఆధునీకరణ ప్రణాళికలో భాగంగా రెండో విడతలో ఈ వాహనాల కొనుగోలు
- ప్రమాదాలకు వేగంగా స్పందించి ఆస్తి, ప్రాణనష్టాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం

ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక శాఖను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాజధాని అమరావతిలోని సీడ్ యాక్సెస్ రోడ్డులో శుక్రవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.40 కోట్ల విలువైన 58 అధునాతన అగ్నిమాపక వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రంలో అగ్నిప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు మిగతా 2లో.



## గుసగుస..!






**గోదావరి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు.. రూ.1000 కోట్లు కేటాయించిన తెలంగాణ ప్రభుత్వం**

- గోదావరి పుష్కరాలపై రేవంత్ సర్కారు ఫోకస్
- సెప్టెంబర్ మొదటి వారం నుంచి పనులు ప్రారంభించాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశం

..2లో.







గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

## 58 ఆధునిక అగ్నిమాపక వాహనాలను ప్రారంభించిన సీఎం

**మొదటిపేజీ తరువాయి**

మరింత వేగంగా, సమర్థవంతంగా స్పందించడమే లక్ష్యంగా ఈ ఆధునికీకరణ చేపట్టారు. కొత్తగా సమకూర్చిన ఈ వాహనాల్లో గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో సేవలు అందించేందుకు 25 అధునాతన ఫైర్ ఫైటింగ్ వాహనాలు, భారీ ప్రమాదాల సమయంలో నిరంతరాయంగా నీటిని సరఫరా చేసేందుకు 14,000 లీటర్ల సామర్థ్యం గల 20 వాటర్ బౌజర్లు ఉన్నాయి. వీటితో పాటు ఇరుకైన, రద్దీ ప్రదేశాల్లోకి వేగంగా చేరుకునేందుకు 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ వాహనాలను కూడా అందుబాటులోకి తెచ్చారు. ఈ వాహనాలను 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేశారు. అగ్నిమాపక శాఖను ఆధునికీకరించేందుకు ప్రభుత్వం మొత్తం మూడు దశల్లో రూ.252.86 కోట్లతో ప్రణాళికను అమలు చేస్తోంది. తొలి దశలో భాగంగా ఇప్పటికే రూ.33 కోట్లతో 65 వాహనాలను అందుబాటులోకి తీసుకురాగా, తాజా ప్రారంభోత్సవం రెండో దశకు చెందింది. మూడో దశలో మరిన్ని వాహనాలతో పాటు అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయనున్నారు. వాహనాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 17 కొత్త ఫైర్ స్టేషన్ల నిర్మాణం, 36 పాత స్టేషన్ల ఆధునికీకరణ పనులు కూడా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ వెంకటరమణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు వాహనాల పనితీరు, ప్రత్యేకతలను ముఖ్యమంత్రికి వివరించారు. ప్రమాదాలకు త్వరితగతిన స్పందించి, ప్రాణ, ఆస్తినష్టాన్ని నివారించడమే లక్ష్యంగా ఈ ఆధునికీకరణ చేపట్టినట్లు వారు తెలిపారు.

## జాతినుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

**మొదటిపేజీ తరువాయి**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం సాయంత్రం జాతినుద్దేశించి ప్రసంగించారు. గడిచిన దశాబ్దంలో ప్రపంచ అనిశ్చితుల మధ్య కూడా దేశం వేగవంతమైన, సమ్మిళిత వృద్ధిని సాధించిందని కొనియాడారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు దేశ ప్రజలంతా సమష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న కఠిన వైఖరిని, అంతర్గత భద్రతలో సాధించిన విజయాలను, ఆర్థిక ప్రగతిని ఆమె తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు.

**ఉగ్రవాదంపై నిర్ణయాత్మక చర్యలు**

ఉగ్రవాదులు, వారికి ఆశ్రయం కల్పిస్తున్న దేశాలపై భారత్ తీసుకున్న నిర్ణయాత్మక చర్యలను రాష్ట్రపతి ప్రశంసించారు. 'ఆపరేషన్ సిందూర్', సింధు జలాల ఒప్పందం నిలిపివేత వంటివి చరిత్రాత్మక నిర్ణయాలని అభివర్ణించారు. "ఆపరేషన్ సిందూర్ మన సైనిక దళాల అసమాన పరాక్రమానికి నిదర్శనం. ఉగ్రవాదంపై భారత సైన్యం ఎంత కచ్చితత్వంతోనైనా చర్యలు తీసుకోగలదని ఈ ఆపరేషన్ నిరూపించింది. ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా, వారి చర్యల పర్యవసానాలను ఎదుర్కోక తప్పదని ఇది గట్టి సందేశం పంపింది" అని ఆమె స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి ఆశ్రయం కల్పిస్తున్న దేశంతో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం దేశ ప్రయోజనాల రీత్యా, ముఖ్యంగా రైతుల శ్రేయస్సు దృష్ట్యా తీసుకున్న కీలకమైన ముందడుగు అని తెలిపారు.

**అభివృద్ధి, సంక్షేమంలో దేశం ముందంజ**

గడిచిన పదేళ్లలో దేశం "వికాస్, విరాసత్" (అభివృద్ధి, వారసత్వం) రెండింటినీ సమన్వయం చేసుకుంటూ వేగంగా పురోగమించిందని రాష్ట్రపతి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా 25 కోట్లకు పైగా ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక సమ్మిళిత పథకమైన 'ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన' కింద దాదాపు 59 కోట్ల మంది బ్యాంకు ఖాతాలు తెరిచారని, వీరిలో 32 కోట్లకు పైగా మహిళలు ఉన్నారని వివరించారు. మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించడం వల్ల పెట్టుబడులు ఆకర్షించడమే కాకుండా, ఉపాధి అవకాశాలు కూడా పెరిగాయని ఆమె పేర్కొన్నారు.

**యువశక్తికి, మహిళా సాధికారతకు పెద్దపీట**

ఇటీవల జరిగిన పేపర్ లీక్ ఘటనలను ప్రస్తావిస్తూ, పరీక్షా వ్యవస్థలో అవకతవకలను అరికట్టి పారదర్శకతను పాటిస్తామని ప్రభుత్వం కృషి చేస్తోందని యువతకు భరోసా ఇచ్చారు. దేశ జనాభాలో 65 శాతం ఉన్న 35 ఏళ్లలోపు యువతే స్టార్టప్ వ్యవస్థకు చోదక శక్తిగా నిలుస్తోందని, దేశ ఉజ్వల భవిష్యత్తుకు వారే సారథులని కొనియాడారు. మహిళా రిజర్వేషన్ చట్టం ద్వారా రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరిగి ప్రజాస్వామ్య పునాదులు బలపడుతున్నాయని అన్నారు. క్రీడల నుంచి రక్షణ రంగం వరకు మహిళలు సాధిస్తున్న విజయాలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

**అంతర్గత భద్రత, సామాజిక పురోగతి**

దేశంలో మావోయిజం అంతం కావడం ఒక చారిత్రాత్మక విజయమని రాష్ట్రపతి అభివర్ణించారు. ఒకప్పుడు మావోయిజంప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు సమ్మిళిత అభివృద్ధి జరుగుతోందని, ఇటీవల బస్తర్‌లో జరిగిన 'బస్తర్ ఒలింపిక్స్' ఇందుకు నిదర్శనమని చెప్పారు. 'ఖేలో ఇండియా' వంటి కార్యక్రమాల ద్వారా దేశంలో క్రీడా పర్యావరణ వ్యవస్థ బలోపేతమై, అంతర్జాతీయ పోటీలలో మన క్రీడాకారుల ప్రదర్శన గణనీయంగా మెరుగుపడిందన్నారు. ప్రజా భాగస్వామ్యం (జన్ భాగీదారీ) అనేది మన దేశ సంప్రదాయమని, పౌరుల భాగస్వామ్యంతోనే జాతీయ సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తోందని తెలిపారు. ఈ సందర్భంగా దేశ విభజన నాటి భయానక పరిస్థితులను గుర్తుచేసుకుంటూ, 500కు పైగా సంస్థానాలను ఏకం చేసిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు నివాళు లర్పించారు. భవిష్యత్ తరాల కోసం సహజ వనరులను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను ఆమె నొక్కిచెప్పారు. ప్రసంగం ప్రారంభానికి ముందు, పార్శీ నూతన సంవత్సరం 'నవ్రోజ్' సందర్భంగా దేశ విదేశాల్లోని పార్శీ సోదర సోదరీమణులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

## నిబంధనల ప్రకారమే శ్రీశైలం నీటి వినియోగం: నిమ్మల రామానాయుడు



రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలపై ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. నిబంధనలకు లోబడే ఆంధ్రప్రదేశ్ శ్రీశైలం నీటిని వినియోగించుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల సమస్యలను పరిష్కరించుకోవడానికి గోదావరి నదీ యాజమాన్య బోర్డు (GRMB), కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (KRMB) సమావేశాలు ఎంతో కీలకమని మంత్రి పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య 66:34 నిష్పత్తిలోనే నీటి పంపకాలు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ వైపు నుంచి ఉన్న అభ్యంతరాలను ఇప్పటికే జీఆర్ఎంబీ దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. జీఆర్ఎంబీ నిబంధనల ప్రకారమే రెండు రాష్ట్రాలు పరస్పరం వ్యవహరించాలని సూచించారు. ఇదే క్రమంలో గోదావరి - కావేరి నదుల అనుసంధానం ప్రాజెక్టుపై కూడా ఆయన మాట్లాడారు. ఈ అనుసంధానానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని అన్నారు.

## అమరావతిలో ఏం జరుగుతోంది.. న్యూయార్క్ టైమ్స్ సెన్సేషన్ స్టోరీ



అమరావతి నగర నిర్మాణం భవిష్యత్ లో ప్రపంచ నగరాలకు దిశానిర్దేశం చేయనుందని న్యూయార్క్ టైమ్స్ అభిప్రాయపడింది. రాజధాని అమరావతి నిర్మాణం ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. ఆధునిక నగరంగా ప్రపంచస్థాయి నిర్మాణ ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న అమరావతి భవిష్యత్తులో పట్టణ ప్రణాళికలకు రోల్ మోడల్ గా నిలవనుందని అంతర్జాతీయ పత్రిక 'ది న్యూయార్క్ టైమ్స్' ప్రత్యేక కథనం వెలువరించింది. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన, సరికొత్త పట్టణ ప్రణాళికా ప్రయోగంగా అభివర్ణిస్తూ 'వన్ మేన్స్ క్వెస్ట్ టు బుల్డ్ ఇండియాస్ మోస్ట్ లివబుల్ సిటీ' (భారతదేశంలో అత్యంత నివాసయోగ్యమైన నగరాన్ని నిర్మించడానికి ఒక వ్యక్తి చేస్తున్న ప్రయత్నం) శీర్షిక ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిని ప్రస్తావిస్తూ రాజధానిపై ఆర్టికల్ ప్రచురించింది. కీలక రంగాల్లో సహకారానికి రూబియో హామీ అమరావతి నగర నిర్మాణం భవిష్యత్ లో ప్రపంచ నగరాలకు దిశానిర్దేశం చేయనుందని న్యూయార్క్ టైమ్స్ అభిప్రాయపడింది. సున్నా నుంచి ఒక మహానగరాన్ని సృష్టించాలన్న సంకల్పం ఎంతటి అద్భుతాలను సృష్టిస్తుందో అమరావతి నిరూపిస్తోందంటూ వెల్లడించింది. దేశంలోని మహానగరాలు అన్నీ తీవ్రమైన కాలుష్యం, రద్దీ, సరైన ప్రణాళిక లేకపోవడం వంటి సమస్యలతో సతమతమవుతున్నాయని, ఈ తరుణంలో అమరావతి నగర రూపకల్పన ఇటు దేశానికి, అటు ప్రపంచ దేశాలకు ఒక సరికొత్త మార్గదర్శకంగా నిలుస్తోందని పేర్కొంది. పర్యావరణ సమతుల్యతను దెబ్బతీయకుండా, దాదాపు 60 శాతం మేర పచ్చదనం నీటి వనరులతో కూడిన హరిత నగరంగా దీనిని తీర్చిదిద్దుతుండటం విశేషమంటూ ప్రశంసించింది. ప్రసిద్ధ అంతర్జాతీయ ఆర్కిటెక్ట్స్ ప్రణాళికలతో, సైక్లింగ్ లేన్లు, జలమార్గాలు, అత్యాధునిక మౌలిక వసతులతో రూపుదిద్దుకుంటున్న తీరు భవిష్యత్ అర్బన్ ప్లానింగ్‌కు అసలైన బెంచ్‌మార్క్‌గా మారుతోందని స్పష్టం చేసింది. అదేవిధంగా భవిష్యత్ సాంకేతికతలకు నిలయంగా అమరావతిని మలుస్తున్నారని తెలిపింది. డిజిటల్, డీప్-టెక్నాలజీ రంగానికి పెద్దపీట వేస్తూ ఏర్పాటు చేస్తున్న 'క్వాంటం వ్యాలీ', దేశ విదేశాల నుంచి దిగ్గజ సాంకేతిక సంస్థలను, యువతను ఆకర్షిస్తోంది. నగరంలో ఏర్పాటవుతున్న అత్యాధునిక క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాలు అమరావతిని కేవలం పరిపాలనా కేంద్రంగానే కాకుండా గ్లోబల్ నాలెడ్జ్ అండ్ ఎకనామిక్ హబ్‌గా ఉన్నతీకరిస్తున్నాయని పేర్కొంది. ఇటువంటి బహుముఖ ప్రణాళికే ప్రపంచ దేశాల మేధావులను ఆకర్షిస్తున్న ప్రధానాంశంగా చెబుతున్నారు.

## సుప్రీం సంచలన నిర్ణయం... సీఎం రేవంత్ రెడ్డి కేసులో బిగ్ ట్విస్ట్



గత పదకొండేళ్లుగా ఉభయ తెలుగు రాష్ట్రాల రాజకీయాలను ఉత్కంఠకు గురిచేస్తున్న 'ఓటుకు నోటు కేసు మళ్లీ మొదటికి వచ్చింది. ఈ కేసును తొలి నుంచి విచారించాలని సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం గురువారం ఓటుకు నోటు కేసుపై విచారణ చేపట్టింది. ఈ సమయంలో నిందితుల తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, తెలంగాణ ప్రభుత్వ న్యాయవాది శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు.

కీలక రంగాల్లో సహకారానికి రూబియో హామీ కేసుపై సుదీర్ఘంగా వాదనలు వినిపించాల్సివున్నందున వాయిదా వేయాలని కోరారు. ఇదే సమయంలో గత విచారణలో వాదనలు విన్న న్యాయమూర్తి ఉద్యోగ విరమణ చేయడంతో తాము కూడా తొలి నుంచి వాదనలు వినాల్సివుందని ధర్మాసనం అభిప్రాయపడింది. న్యాయవాదులు కూడా ఇందుకు సిద్ధమవడంతో కేసును మళ్లీ మొదటి నుంచి విచారిస్తామని సుప్రీంకోర్టు ప్రకటించింది. ఇక సుప్రీం తాజా నిర్ణయంతో ఓటుకు నోటు కేసు మరోమారు హాట్ టాపిక్ అవుతోంది. ఈ కేసులో నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దాఖలు చేసిన పిటిషన్లలో కేసు ప్రమాణికతనే ప్రశ్నించడంతో సుప్రీం కోర్టు నిర్ణయం తీవ్ర చర్చకు దారితీస్తోందని చెబుతున్నారు. కేసులో గతంలో జరిగిన విచారణను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందని చెబుతున్నారు. గతంలో ఈ కేసును విచారించిన ధర్మాసనంలోని ఒక న్యాయమూర్తి పదవీ విరమణ చేయడం, తదనంతర న్యాయ ప్రక్రియలో సాంకేతికపరమైన అడ్డంకులతో ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. న్యాయ ప్రక్రియలో పారదర్శకతను పాటిస్తూ, ఇప్పటివరకు జరిగిన వాదనలను పక్కనపెట్టి, కేసును మొదటి నుండి కొత్తగా విచారణ చేపట్టాలని సుప్రీం నిర్ణయించడంతో కేసు భవిష్యత్తుపై ఉత్కంఠ రేగుతోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పిటిషన్ లో కేసు విచారణార్హతను ప్రశ్నించడంపై విస్తృత చర్చ జరుగుతోంది. అవినీతి నిరోధక చట్టం - 1988 పరిధిలో ఈ వ్యవహారం వస్తుందా? లేదా? అనేదే ముందుగా తేల్చాలని రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాదులు వాదిస్తున్నారు. శాసనమండలి ఎన్నికల్లో ఓటు వేయడం అనేది ప్రభుత్వ ఉద్యోగి విధి నిర్వహణ కిందకు రాదని, కాబట్టి అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్లు 7, 11 ఈ కేసులో వర్తించవని రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాదులు వాదిస్తున్నారు. మరోవైపు, 2018లో జరిగిన చట్ట సవరణలు పాత కేసులకు వర్తించవని, అప్పటి చట్టాల ప్రకారం ఈ కేసు నిలబడదనే వాదనలతో చట్టపరమైన లోపాలను ఎత్తిచూపుతూ కేసును కొట్టివేయాలని కోరుతున్నారు. ఇక న్యాయ ప్రక్రియలో జాప్యం జరగడం వల్ల ఓటుకు నోటు కేసు తెలంగాణ రాజకీయాల్లో మరికొంత కాలం హాట్ టాపిక్ గా కొనసాగనుందని అంటున్నారు. సెప్టెంబర్ 5న జరగనున్న తదుపరి విచారణలో సుప్రీంకోర్టు ఎలాంటి దిశానిర్దేశం చేస్తుందనేది ఆసక్తి రేపుతోందని చెబుతున్నారు, ఈ కేసులోని చట్టపరమైన చిక్కుముడులను కోర్టు ఎలా పరిష్కరిస్తుందనేది కూడా చూడాల్సివుందని అంటున్నారు. ఏది ఏమైనా, ఓటుకు నోటు కేసు మళ్ళీ మొదటికి రావడం, తెలుగు రాజకీయాల్లో పాత గాయాలను మరోసారి కెలికినట్లయింది.

## గోదావరి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు.. రూ.1000 కోట్లు కేటాయించిన తెలంగాణ ప్రభుత్వం

- **రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక అధికారుల నియామకం**
- **పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక డాష్‌బోర్డ్**
- **పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించింది. ఈ పుష్కరాల పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించినట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సెప్టెంబర్ మొదటి వారంలోనే పనులు ప్రారంభించి, ఆగస్టు నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నేడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో 'గోదావరి పుష్కరాలు-2027'పై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశానికి మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. పుష్కరాల ఏర్పాట్లపై శాఖల వారీగా జరుగుతున్న పురోగతిని కమిటీ సభ్యులు సమీక్షించి, అధికారులకు కీలక సూచనలు చేశారు. భక్తుల రద్దీ అత్యధికంగా ఉండే 'టైర్-1' ప్రాంతాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. కీలక ప్రాంతాల్లో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడొద్దని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా సీనియర్ అధికారులు బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు దేవాదాయ శాఖ ప్రత్యేక డాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రహదారుల అనుసంధానంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి, స్థానిక నిధులతో పనులు పూర్తి చేయాలన్నారు. పుష్కరాల ఏర్పాట్లలో స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా అధికారులు, పండితులను భాగస్వాములను చేయాలని సూచించారు. భక్తులకు సేవ చేసేందుకు ఆసక్తి ఉన్న స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలను ముందుగానే గుర్తించాలన్నారు. పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే పుష్కరాలు విజయవంతం అవుతాయని ఆయన పేర్కొన్నారు.

## హద్దులు దాటొద్దు, భాష జాగ్రత్త!

# జనసైనికులకు మరోసారి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం

- **సోషల్ మీడియా వాడకంపై జనసేన శ్రేణులకు పవన్ కల్యాణ్ మార్గదర్శకాలు**
- **వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం వాడొద్దని స్పష్టం**
- **కూటమి ప్రభుత్వ స్ఫూర్తికి అనుగుణంగా వ్యవహరించాలని సూచన**
- **పార్టీ క్రమశిక్షణ, అంతర్గత విషయాలపై 9 కీలక మార్గదర్శకాలు జారీ**



సోషల్ మీడియా వేదికగా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన వైఖరిపై జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. పార్టీ నేతలు, జనసైనికులు, వీర మహిళలు పోస్టులు పెట్టేటప్పుడు, వివిధ అంశాలపై స్పందించేటప్పుడు భాష విషయంలో సంయమనం పాటించాలని, పరిధి దాటవద్దని ఆయన స్పష్టంగా దిశానిర్దేశం చేశారు. అనవసర విషయాలపై ఇష్టానుసారం మాట్లాడటం, అసభ్య పదజాలం ఉపయోగించడం సరికాదని స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో, ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న తరుణంలో పార్టీ ప్రతిష్ఠకు భంగం కలగకుండా వ్యవహరించాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియాలో మాట్లాడే సమయంలో పార్టీ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

**జనసేన శ్రేణులు పాటించాల్సిన 9 మార్గదర్శకాలు:**

1. వ్యక్తిగత విషయాలు, వ్యక్తిగత దూషణల జోలికి వెళ్లవద్దు.
2. పార్టీల సిద్ధాంతాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా స్పందించాలి.
3. ఏదైనా విషయం మీద మాట్లాడే సమయంలో ఆవేశాలకు లోను కావద్దు. అసభ్య పదజాలాన్ని వాడవద్దు.
4. మహిళలను గౌరవించి మాట్లాడాలి.
5. పార్టీ అంతర్గత అంశాల పట్ల సోషల్ మీడియా వేదికగా ఇష్టానుసారం మాట్లాడరాదు. పార్టీ భావజాలాన్ని కించపరిచేలా మాట్లాడే వారిని పార్టీ ఉపేక్షించదు.
6. పార్టీ క్రమశిక్షణకి విఘాతం కలిగించేలా, జనసైనికుల్ని రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండండి. వారి ప్రభావానికి లోను కావొద్దు.
7. కూటమి ప్రభుత్వ స్ఫూర్తిని నిలబెట్టేలా మాట్లాడాలి.
8. రాజకీయ శత్రువుల సోషల్ మీడియా ప్రచార వలలో పడొద్దు. పార్టీలో అంతర్గత విభేదాలు సృష్టించే కుట్రలను తిప్పికొట్టాలి.
9. పార్టీ అభ్యున్నతి, పార్టీ కోసం కష్టించి పనిచేసే జన సైనికులు, వీర మహిళల సంక్షేమం ఎల్లప్పుడూ అధ్యక్షుల వారి దృష్టిలో ఉంటుంది. సోషల్ మీడియాలో రకరకాల విష ప్రచారాలను తిప్పి కొట్టండి.

రాజకీయ ప్రత్యర్థులు సోషల్ మీడియా ద్వారా పార్టీలో అంతర్గత విభేదాలు సృష్టించేందుకు చేసే ప్రయత్నాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారి కుట్రలను తిప్పికొట్టాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. పార్టీ క్రమశిక్షణే అత్యంత కీలకమని, దానికి విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఈ ప్రకటన ద్వారా పార్టీ అధిష్ఠానం గట్టి హెచ్చరికలు పంపింది. ఇటీవల ఒంగోలులో టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, జనసేన నేత బాలినేని శ్రీనివాసరెడ్డిల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం నడిచిన నేపథ్యంలో, పవన్ కల్యాణ్ తాజా మార్గదర్శకాలు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## గోల్డ్ బాండ్ల పంట పండింది.. ఈసారి పెట్టుబడికి నాలుగింతల లాభం!

- **సావరీన్ గోల్డ్ బాండ్ 2019-20 సిరీస్‌కు భారీ రాబడి**
- **రూ. 3,449 ఇష్యూ ధర కాగా.. రూ. 15,310 రిడెంప్షన్ ధర**
- **ఏడేళ్ల కాలంలో పెట్టుబడిపై 344 శాతం లాభం**
- **లక్ష రూపాయల పెట్టుబడిపై రూ. 4.44 లక్షల రాబడి**
- **మూలధన లాభంతో పాటు 2.5% వార్షిక వడ్డీ అదనం**



సావరీన్ గోల్డ్ బాండ్లలో (ఎస్జీబీ) పెట్టుబడి పెట్టిన వారికి కనకవర్షం కురిసింది. 2019 ఆగస్టు 14న జారీ చేసిన ఎస్జీబీ 2019-20 సిరీస్-3 ముందస్తు ఉపసంహరణ (ప్రీమెచ్యూర్ రిడెంప్షన్) ధరను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ప్రకటించింది. ఈ బాండ్లను కొనుగోలు చేసిన ఇన్వెస్టర్లు 2026 ఆగస్టు 14 నుంచి తమ పెట్టుబడులను నగదుగా మార్చుకోవచ్చని తెలిపింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి యూనిట్ (గ్రాము) ఇష్యూ ధర రూ. 3,449 కాగా, ఇప్పుడు దాని రిడెంప్షన్ ధరను రూ. 15,310గా ఆర్బీఐ నిర్ణయించింది. అంటే, ఏడేళ్ల వ్యవధిలో పెట్టుబడి విలువ ఏకంగా నాలుగింతలకు పైగా పెరిగింది. ప్రతి యూనిట్‌పై నికరంగా రూ. 11,861 లాభం వచ్చినట్లు లెక్క. శాతం పరంగా చూస్తే ఇది సుమారు 343.9 శాతం రాబడితో సమానం. ఈ లాభం కేవలం బంగారం ధరల పెరుగుదల వల్ల వచ్చింది మాత్రమే. దీనికి పెట్టుబడి కాలంలో లభించిన 2.5 శాతం వార్షిక వడ్డీ అదనం. ఉదాహరణకు, ఒక ఇన్వెస్టర్ ఆ సమయంలో లక్ష రూపాయలు పెట్టుబడిగా పెట్టి ఉంటే, వారికి సుమారు 28.99 యూనిట్లు కేటాయించి ఉంటారు. ప్రస్తుత రిడెంప్షన్ ధర ప్రకారం ఆ పెట్టుబడి విలువ రూ. 4.44 లక్షలకు చేరుకుంది. అంటే, వడ్డీని మినహాయిస్తేనే నికరంగా రూ. 3.44 లక్షల లాభం వచ్చినట్టు. వార్షికంగా ఇది సుమారు 23.7 శాతం రాబడితో సమానం. సాధారణంగా ఎస్జీబీల మెచ్యూరిటీ కాలం 8 సంవత్సరాలు ఉంటుంది. కానీ, జారీ చేసిన ఐదేళ్ల తర్వాత వడ్డీ చెల్లింపు తేదీలలో ముందస్తుగా ఉపసంహరించుకునే వెసులుబాటును ఆర్బీఐ కల్పిస్తుంది. రిడెంప్షన్ ధరను, ఉపసంహరణ తేదీకి ముందున్న మూడు పనిదినాల్లో (ఆగస్టు 11, 12, 13) 999 స్వచ్ఛత కలిగిన బంగారం ముగింపు ధరల సగటు ఆధారంగా ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (ఐబీజేఏ) నిర్ణయించింది. ఈ ముందస్తు ఉపసంహరణ అవకాశం గురించి బాండ్ల జారీ సమయంలోనే పెట్టుబడిదారులకు తెలియజేశారు.

## వీధి నాటకాలు ఆడకండి.. కావాలంటే వైసీపీ నేతలకు నిరుద్యోగ భృతి ఇప్పిస్తా!: సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి

- **జెన్-జీ దీక్షల పేరుతో వైసీపీ నేతలు వీధి నాటకాలు ఆడుతున్నారని దీపక్ రెడ్డి విమర్శ**
- **రాజకీయ నిరుద్యోగులుగా మారిన వైసీపీ నేతలకు నిరుద్యోగ భృతి ఇప్పిస్తానని ఎద్దేవా**
- **కూటమి ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో ఉద్యోగాలు, పెట్టుబడులు వస్తున్నాయని వెల్లడి**
- **సీడాప్ ద్వారా యువతకు ఉచిత శిక్షణ, 14 రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని స్పష్టీకరణ**
- **అసెంబ్లీకి వచ్చి దమ్ముంటే చర్చలో పాల్గొనాలని వైసీపీకి సవాల్**

కూటమి ప్రభుత్వం యువత భవిష్యత్తు, ఉద్యోగ కల్పనపై స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతుంటే, గొడ్డలి పార్టీ నేతలు మాత్రం రాజకీయ నిరుద్యోగులుగా మారి వీధి నాటకాలు ఆడుతున్నారని సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పారదర్శకంగా జరిగిన డీఎస్సీపై 'జెన్-జీ' దీక్షల పేరుతో ఫ్లెక్సీలు పెట్టి గొడవ చేస్తున్నారని, కానీ అక్కడ కూర్చున్న వారిలో ఒక్కరు కూడా యువకులు లేరని, 60 ఏళ్లు దాటిన రాజకీయ నిరుద్యోగులే ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇవాళ మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో దీపక్ రెడ్డి మాట్లాడుతూ, వైసీపీ నేతల తీరుపై పదునైన విమర్శలు చేశారు.

**రాజకీయ నిరుద్యోగుల దయనీయ పరిస్థితి**

"ప్రజలు అధికారం నుంచి గెంటేయడంతో వైసీపీ నేతలంతా రాజకీయ నిరుద్యోగులుగా మిగిలిపోయారు. 'వై నాట్ 175' అంటూ విర్రవీగిన వారికి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. జగన్ పులివెందుల ఎమ్మెల్యేగా మిగిలిపోయి, ఏపీకి రాకుండా కర్ణాటక ప్యాలెస్‌లో ఉంటున్నారు. ఆ పార్టీ నేతలు రెండేళ్లుగా పనిలేకుండా ఇంట్లో కూర్చుంటే భార్యలు కూడా నిలదీస్తుండటంతో, ఇలాంటి అర్థం లేని కార్యక్రమాలతో నాటకాలు ఆడుతున్నారు. బొత్స సత్యనారాయణ బండి గ్యారేజ్‌కు వెళ్ళింది. కొడాలి నాని గుట్కాలు తిని ఆరోగ్యం పాడుచేసుకుని, అరెస్ట్ భయంతో బతుకుతున్నాడు. రోజా గారు మళ్లీ పాత టీవీ షోల దారి పట్టారు. అనంతపురంలో 'గుడ్ మార్నింగ్' నేతకు ప్రజలు శాశ్వతంగా 'గుడ్ నైట్' చెప్పారు. వీరి పరిస్థితి చూస్తే జాలి వేస్తోంది. అందుకే ఓ ఆఫర్ ఇస్తున్నా.. ఉద్యోగాలు కావాల్సిన వైసీపీ పార్టీ నేతల లిస్ట్ ఇవ్వండి. మీకు స్కిల్స్ నేర్పినా ప్రయోజనం లేదు, క్రిమినల్ రికార్డులున్న మిమ్మల్ని ఏ కంపెనీ తీసుకోదు. కాబట్టి మీ అందరికీ ప్రభుత్వ 'నిరుద్యోగ భృతి' ఇప్పించే ప్రయత్నం చేస్తా" అని దీపక్ రెడ్డి హామీ ఇచ్చారు.

**కూటమి పాలనలో ఉద్యోగాల విప్లవం**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో 'స్వర్ణాంధ్ర విజన్ 2047' లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని దీపక్ రెడ్డి తెలిపారు. "రాష్ట్రానికి వస్తున్న మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (FDI) 6 రెట్లు (600%) పెరిగాయి. రూ. 11.37 లక్షల కోట్ల ప్రాజెక్టులు ఇప్పటికే గ్రౌండింగ్ అయ్యాయి, వీటితో 10 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. మరో రెండేళ్లలో రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులతో 24 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తాం. నారా లోకేశ్ 'యువగళం'లో ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీ దిశగా ఇప్పటికే 7,28,347 ఉద్యోగాలు కల్పించాం. ఇది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం" అని గణాంకాలతో వివరించారు.

**సీడాప్ ద్వారా యువతకు స్వర్ణయుగం..** సీడాప్ ద్వారా యువతకు అందిస్తున్న శిక్షణ, సౌకర్యాలను దీపక్ రెడ్డి పూసగుచ్చినట్లు వివరించారు. "రాష్ట్రవ్యాప్తంగా 1501 కేంద్రాల ద్వారా 7,79,804 మందికి శిక్షణ ఇచ్చాం. గత వైసీపీ హయాంలో 2020-21లో సీడాప్ ద్వారా ఇచ్చింది కేవలం 7,295 ఉద్యోగాలే. శిక్షణ సంస్థలకు బిల్లులు కూడా చెల్లించకుండా స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవస్థను నాశనం చేశారు. కానీ మేము, ఒక్కో విద్యార్థిపై 3 నెలల్లో లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేస్తూ రవాణా, భోజనం, వసతి సహా 14 రకాల సౌకర్యాలు ఉచితంగా కల్పిస్తున్నాం. శిక్షణ పొందిన వారికి 95 శాతం ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. మా పనితీరుకు 'స్కోచ్ అవార్డు'తో పాటు కేంద్ర ప్రభుత్వ ప్రశంసలు దక్కాయి. కేంద్రం మరో రూ. 1022 కోట్లు అదనపు నిధులు మంజూరు చేసింది" అని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ ఆలోచనలతో రూపుదిద్దుకున్న 'నైపుణ్యం' పోర్టల్ ద్వారా యువతకు, కంపెనీలకు మధ్య వారధిగా నిలుస్తున్నామని చెప్పారు.

**దమ్ముంటే అసెంబ్లీకి రండి**

"గత పాలనలో ఏపీపీఎస్సీ ద్వారా యువత జీవితాలతో ఆడుకున్నందుకు జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి. మరో మెగా డీఎస్సీకి ప్రభుత్వం సిద్ధమవుతుంటే, వైసీపీ నేతలు మాత్రం అసత్య ప్రచారాలు చేస్తున్నారు. యువతకు నెలకు రూ. 3,000 భృతి ఇవ్వడం కంటే, 3 నెలల్లోనే వారిపై రూ. లక్ష పెట్టుబడి పెట్టి జీవితాంతం నిలబడేలా చేస్తున్నాం.

## అమరావతి పోలీసులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా పల్నాడు జిల్లా అమరావతి పోలీసుల ఆధ్వర్యంలోరోడ్డు భద్రతపై భారీ అవగాహన ర్యాలీ శుక్రవారం అమరావతి పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, అతివేగం మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండటం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

అనంతరం అమరావతి ప్రజల భాగస్వామ్యంతో హెల్మెట్ వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని పోలీసులు సూచించారు. హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి సురక్షితంగా ప్రయాణించండి అని పోలీసులు నినాదాలు చేశారు. ప్రజల భద్రతే అమరావతి పోలీసుల ప్రధాన లక్ష్యమని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## గ్రామాలు పల్లెలు అభివృద్ధే ఎమ్మెల్యే ధ్యేయం సుబ్బు



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : గ్రామాలు పల్లెలు అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం. పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ సభ్యులుభాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు,క్రోసూరు మండలం పెరికపాడు గ్రామంలో క్రొత్త వీధి దీపాలుబిగించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ పెరికపాడు గ్రామ అధ్యక్షులుపొత్తూరి రవి కుమార్‌పెరికపాడు మరియు తండా గ్రామంలో ఉన్నఅన్ని స్తంభాలకుపెరికపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. వీరేంద్రబాబు సమక్షంలోక్రొత్త వీధి దీపాలు బిగించి వెలిగించడం జరిగింది. అలాగే గ్రామంలో ఉన్నసైడ్ డ్రైనేజి కాల్వల సమస్యలు, త్రాగునీరు సమస్యలను త్వరలోపూర్తి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్రోసూరు మండలం ఆర్గనైజింగ్ సెక్రటరీ జడ సుబ్బు, గ్రామ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీబయ్యవరపు సుబ్బారావు,ఆవుల వినోద్,బండారు వెంకట్రావు,సబ్బాసోతు నాగేశ్వరావు నాయక్,కుంభ సాంభశివరావు,బయ్యవరపు సదాశివరావు,ఆవుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణా తరగతుల్లో పాల్గొన్న కొమ్మాలపాటి శ్రీధర్





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం : మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న యూనిట్ ఇంచార్జ్ శిక్షణా తరగతుల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పలు కీలక అంశాలపై శిక్షణ అందించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్. ఈ సందర్భంగా పోల్ మేనేజ్మెంట్ సంస్థాగత బలోపేతం, పార్టీ నిర్మాణం, క్షేత్రస్థాయి సమన్వయం వంటి అంశాలపై కార్యకర్తలకు లోతైన అవగాహన కల్పించారు. పార్టీ విజయానికి సమర్థవంతమైన ప్రణాళిక, క్రమశిక్షణ, సమిష్టి కృషి ఎంతో కీలకమని వివరించారు.

## ఇంటింటా జాతీయ జెండా ఎగరాలి శిఖా శాంసన్



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం : భారతదేశ స్వాతంత్ర్యమున కు గుర్తుగా ప్రతి ఇంటి పై త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసే విధంగా ప్రజలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో ప్రతి ఒక్కరు ఇంటిపై జండా ఎగరవేసి దేశభక్తిని పెంపొందించుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగి శిఖా శాంసన్ శుక్రవారం పేర్కొన్నారు. మన జాతీయ పతాకం దేశానికి గర్వకారణమని , త్రివర్ణ పతాకం ప్రతి భారతీయుడికి నిరంతర స్ఫూర్తి , ప్రేరణ శక్తి అని పేర్కొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అలోకం సుధాకర్ బాబు



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : బిజెపి రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు ఆలోకం సుధాకర్ బాబు. భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పీవిఎన్ మాధవ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పల్నాడు జిల్లా అమరావతి మండలం చెందిన అలోకం సుధాకర్ బాబును బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించారు. ఈ మేరకు అలోకం సుధాకర్ బాబు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూనాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించడంలో సహకరించిన రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి (సంఘటనా మంత్రి) ఎన్. మధుకర్ జీ కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు అలోకం తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నాయకత్వం నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని ఆయన తెలియజేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : అనారోగ్యం భారిన పడి చికిత్స పొందిన బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ శుక్రవారం పంపిణీ చేశారు. నియోజకవర్గంలోనిఅచ్చంపేట,క్రోసూరు,బెల్లంకొండ మండలాల్లో 20 మందికి మంజూరైన 9,19,684 రూపాయల చెక్కులను ఆయన బాధితులకు అందించారు. ఆపదకాలంలో అనారోగ్యం భారిన పడి అప్పులు చేసి చికిత్స పొందిన వారికి ఆర్థిక సాయం అందించి ముఖ్యమంత్రి చంద్రన్న వారికి భరోసాగా నిలుస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా చంద్రన్న నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. కోట్ల రూపాయలను సహాయంగా అందించి ప్రతి ఒక్క కుటుంబానికి చంద్రన్న అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు నలజాల సదాశివరావు, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు యువ నాయకులు రాయపాటి అమృత రావు తదితరులు పాల్గొన్నారు.

## మాతృభూమి మాతృబాష మనకు రెండు కళ్ళు భానుప్రకాష్




క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : అమెరికా రాజధానిలో జరిగిన ఆటా 19 వ ప్రపంచ మహాసభలలో తెలుగు సాహిత్య వేదికపై అతిధిగా మాగులూరి భానుప్రకాష్ పాల్గొన్నారు. అమెరికాలో పాఠశాల వేదికగా తెలుగు భాష వ్యాప్తికి చేస్తున్న కృషిని గౌరవించి అతిధిగా తనను ఆహ్వానించటం సంతోషమని తెలుపుతూ వృత్తి, ఉపాధి, వ్యాపార రీత్యా అమెరికాకి వచ్చిన లక్షలాది భారతీయులు ముఖ్యంగా తెలుగు వారు ఈ తరం తమ పిల్లలకు మాతృబాష తెలుగు నేర్పించటం చాలా బాధ్యతతో కూడిన విధిగా పేర్కొన్నారు. భాషే బంధానికి మూలమని తెలుగు భాష ఔన్నత్యాన్ని, మనదైన ఘన చరిత్రను ఈతరం పిల్లలకు, భావి భారత పౌరులకు అందించటంలో, బంధాలను నిలబెట్టుకోవడంలో తెలుగు భాష పునాదిగా భావించి.. విద్య, ఉపాధి కోసం ఏ భాష నేర్చుకున్నా, ఎన్ని భాషలు అబ్యాసం చేసినా..మన అమ్మ భాష తెలుగును పరిరక్షించుకోవటం ఏ దేశమేగినా ఎందు కాలిడినా తెలుగు వెలుగులను విస్తరించటం దేశ విదేశాలలో ఉన్న ప్రతి తెలుగు కుటుంబం కర్తవ్యమన్నారు.

## చీరాలలో ఘనంగా త్రివర్ణ సైకిల్ ర్యాలీ





చీరాల, ఆగస్టు 14 (క్రైమ్ కౌంటర్): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చీరాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం త్రివర్ణ సైకిల్ ర్యాలీ, భారీ జాతీయ జెండా ప్రదర్శన, జాతీయ జెండా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. చీరాల మున్సిపల్ కార్యాలయం నుంచి ముక్కోనపు పార్కు మీదుగా గడియార స్తంభం వరకు త్రివర్ణ సైకిల్ ర్యాలీ సాగింది. ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొని ర్యాలీని ఉత్సాహపరిచారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన 80 అడుగుల భారీ జాతీయ జెండా ప్రదర్శనను ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రారంభించారు.

పెద్ద సంఖ్యలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్న జాతీయ జెండా ర్యాలీ దేశభక్తి నినాదాలతో ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో జాతీయ భావం, దేశభక్తి స్ఫూర్తి మరింత పెంపొందాలని ఆకాంక్షించారు. దేశభక్తి, ఐక్యత, అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమాల్లో అధికారులు, విద్యార్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీ.యం.శ్రీ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తు.

క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.పల్నాడు జిల్లా,దుర్గి స్థానిక పి.యం.శ్రీ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల యందు ఖాళీగా ఉన్న పిజిటి జులాజీ పోస్టును 2026–2027 విద్యా సంవత్సరానికి గాను తాత్కాలిక ప్రతిపదిక నియమించుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ షేక్.యం.రెహమాన్ ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో ఎం.ఎస్.సి, బీఈడీ అర్హత కలిగి ఉండవలెను. నెలకు 12000 రూపాయలు జీతంతో తాత్కాలిక ప్రతిపదిక పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులు తమ ఓర్జినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీలతో 17–8– 2026 వ తేదీ ఉదయం 10 గంటలకు దుర్గి పి.యం.శ్రీ ప్రభుత్వ మోడల్ స్కూల్ నందు హాజరు కావలసిందిగా ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# కేంద్రియ విద్యాలయం లో హర్ ఘర్ తిరంగా ర్యాలీ







క్రైం కౌంటర్ కోటేశ్వరరావు సత్తనపల్లి నియోజకవర్గం : సత్తనపల్లి పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ మరియు మెగా ప్లానిటేషన్ డే. ముఖ్యఅతిథిగా అతిథిగా పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల ఘన స్వాగతం పలికిన ప్రధానోపాధ్యాయులు జగదీష్ గుప్తా. భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో సత్తెనపల్లి పీఎం శ్రీ కేంద్రియ విద్యాలయం లో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ, "మెగా ప్లానిటేషన్ డే"శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ కృత్తిక శుక్ల కు ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ చేతుల మీదుగా దీప ప్రజ్వలన గావించారు. అనంతరం జిల్లా అటవీ శాఖ అధికారి ఏర్పాటు చేసిన మెగా ప్లాంటేషన్ డే కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృత్తిక శుక్ల మాట్లాడుతూ 2018లో నేను జాయింట్ కలెక్టర్ గా పని చేసేటప్పుడు సత్తెనపల్లి మరియు ఎడ్లపాడు కేంద్రీయ విద్యాలయాల ప్రాంగణం ఏర్పాటు నేను భాగస్వామి నై ఉన్నానని తెలిపారు. ఇప్పుడు మాచర్ల మరియు నరసరావుపేట పట్టణాలలో కూడా కేంద్రియ విద్యాలయాలకు స్థలం కేటాయింపును నేను బాధ్యతగా వహించు చున్నాను అని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని కష్టపడి పనిచేయడం, నైతిక విలువలను పాటించడం, ఐక్యతను పెంపొందించడం, సామాజిక సేవలో భాగస్వాములు కావడం చదువులో నైపుణ్యం వంటి అంశాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండాను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని,దేశ సార్వభౌమత్వం, సమగ్రతను కాపాడేందుకు అందరూ కట్టుబడి ఉండాలని సూచించారు. మెగా ప్లాంటేషన్ డే ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దాని ఎదుగుదల మరియు సంరక్షణను పాఠశాలలో ఉన్నంతవరకు తనదే బాధ్యతగా వహించాలని అన్నారు.మొక్కలు పెంపునకు పర్యావరణం లో ఎటువంటి ఉపయోగాలు ఉన్నాయో ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకంపై జరిగే అనర్థాలను వివరించారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులను అందజేశారు. కేంద్రియ విద్యాలయంలో చదువుకున్న విద్యార్థులకు క్రమశిక్షణ, క్రీడల్లో నైపుణ్యం, పర్యావరణం పై అవగాహన ఉంటాయని దానికి కారణం ఇక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయులు వారి మంచి శిక్షణ వలనే వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి(డి యఫ్ ఓ), రెవిన్యూ డివిజన్ అధికారి( ఆర్డిఓ),సత్తెనపల్లి మండల తహశీల్దార్, మండల విద్యాశాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు,పాఠశాల ఉపాధ్యాయులు తదితరుల ప్రముఖులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే తెనాలి



క్రైం కౌంటర్ కోటేశ్వరావు తాడికొండ నియోజకవర్గం : మేడికొండూరు సొసైటీ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ శుక్రవారం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అర్జీని పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెనాలి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

# అలోకం సుధాకర్ ను సత్కరించిన ఎమ్మెల్యే ప్రవీణ్



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : బిజెపి రాష్ట్ర కార్యవర్గ సీనియర్ నాయకులు అలోకం సుధాకర్ బాబు శుక్రవారం పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులుగా అలోకం సుధాకర్ బాబు నియమితులవటం సంతోషమన్నారు. సుధాకర్ బాబు కు శాలువా కప్పి ఘనంగా సత్కరించి ఎమ్మెల్యే ప్రవీణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జానీ, గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్ర అప్పారావు, అమరావతి మండల అధ్యక్షుడు మంచినేని రాజా, నందిగాం ఆశీర్వాదం, అక్కల రామిరెడ్డి, నరిశెట్టి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రుణాలు ఎరువులు పంపిణీ చేసిన తెనాలి





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : మేడికొండూరు మండలం పొట్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మేడికొండూరు గ్రామంలోని సొసైటీ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు రుణాలు మరియు ఎరువులు పంపిణీ చేశారు తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన రుణ సదుపాయాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా సహకార సంఘాల ద్వారా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సహకారం అందిస్తూ, వారి అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియకు సహకరించండి.- ఎమ్మెల్యే. అరవిందబాబు.



క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట. (ఇంచార్జ్ : జి.ఎం.కె.గాంధీ.)–ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఎన్నికల అధికారులు జారీ చేసే హియరింగ్ నోటీసులకు ప్రతి ఓటరు తప్పనిసరిగా స్పందించి అవసరమైన సవరణలు చేసుకోవాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సూచించారు. శుక్రవారం ఆయన నరసరావుపేట పురపాలక కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తనను కలిసి తన ఓటరు ధ్రువీకరణ ఫారాన్ని సమర్పించారు. తన ఓటరు కార్డులో తండ్రి పేరు విషయంలో ఉన్న చిన్నపాటి పొరపాటును సరిచేసుకునేందుకు అధికారులు జారీ చేసిన హియరింగ్ నోటీసు మేరకు స్వయంగా కార్యాలయానికి హాజరై సవరణ ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఓటరుగా ఎన్నికల నిబంధనలను పాటిస్తూ మున్సిపల్ కార్యాలయానికి వచ్చి తన ఓటరు వివరాల్లో సవరణ చేయించుకున్నానని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం హియరింగ్ నోటీసు అందిన ఓటరు స్వయంగా అధికారుల ఎదుట హాజరై అవసరమైన సవరణలు చేయించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పేర్కొన్నారు. హియరింగ్ నోటీసులు అందిన ప్రతి ఓటరు నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులను సంప్రదించి తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా, సక్రమంగా పూర్తయ్యేందుకు ప్రజలందరూ ఎన్నికల అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కోరారు.

# వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన పాల్గొన్న తెనాలి





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : మేడికొండూరు మండలం పేరెచర్ల గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ కొబ్బరికాయ కొట్టి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలికి వాకింగ్ ట్రాక్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలకు భద్రత ఏది సార్..స్పీడ్ బ్రేకర్లను నిర్మించరా!

క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, పట్టణం లోని మహబూబ్ నగర్ కాలనీ జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల వద్ద స్పీడు బేకర్లను నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతినిత్యం ఈ వైపునలారీలు , మోటర్ సైకిల్ లు తదితర వావనాలు రాకపోకలు చేస్తుంటాయి. ప్రమాదాలు జరిగిన తర్వాత అధికారులు చింతించినా ప్రయోజనంఉండదు. ఆస్తి నష్టం,ప్రాణ నష్టం జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించవలసి వస్తుందని పలువురు పేర్కొన్నారు. ఎక్కడ 225మంది విద్యార్థులు ఉన్నారు. 13 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాఠ్యాంశాలనుబోధిస్తారు. ప్రైమరీ తరగతులకు 6 గదులు, ఉన్నత పాఠశాలకు 8 గదులుఉన్నాయి. 2002 ప్రాథమిక పాఠశాల, 2018 యూపీ పాఠశాల, 20 /23 ఉన్నత పాఠశాల అప్ గ్రేడ్ చేశారనీ హెచ్ఎం షేక్ ఎంబి బాషా పేర్కొన్నారు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Sub Editor. Gunturu Ramesh, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2“.Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.



PRGI: APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 244 ప్రకాశం, శనివారం 15- 08 - 2026 పేజిలు : 4 వెల. 2




## విద్యార్థుల ప్రాణాలకు భద్రత ఏది సార్..స్పీడ్ బ్రేకర్లను నిర్మించరా!




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణం లోని మహబూబ్ నగర్ కాలనీ జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల వద్ద స్పీడు బేకర్లను నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతినిత్యం ఈ వైపునలారీలు , మోటర్ సైకిల్ లు తదితర వావనాలు రాకపోకలు చేస్తుంటాయి. ప్రమాదాలు జరిగిన తర్వాత అధికారులు చింతించినా ప్రయోజనంఉండదు. ఆస్తి నష్టం,ప్రాణ నష్టం జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించవలసి వస్తుందని పలువురు పేర్కొన్నారు. ఎక్కడ 225మంది విద్యార్థులు ఉన్నారు. 13 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాఠ్యాంశాలనుబోధిస్తారు. ప్రైమరీ తరగతులకు 6 గదులు, ఉన్నత పాఠశాలకు 8 గదులుఉన్నాయి. 2002 ప్రాథమిక పాఠశాల, 2018 యూపీ పాఠశాల, 20 /23 ఉన్నత పాఠశాల అప్ గ్రేడ్ చేశారనీ హెచ్ఎం షేక్ ఎంబి బాషా పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల వద్ద స్పీడ్ బ్రేకర్లనునిర్మించాలనిపలువురు కోరుతున్నారు.

## తడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనారోగ్య పాలు

**ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతపై పలు అనుమానాలు**


**కాలం చెల్లిన ఫైర్ సిలిండర్లు, హాస్పిటల్ మొత్తం అపరిశుభ్రత**

**హాస్పిటల్స్ లో అపరిశుభ్రత వల్ల వ్యాధులు సోకే ప్రమాదం.**




**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి :::కె రాఘవ** తిరుపతి జిల్లా తడ మండలం లోని ఓబుల్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అద్వాని స్థితిలో ఉంది. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారం రోజుల నుండి శుభ్రం చేయకుండానే వచ్చిన రోగులకు వైద్యం చేయడం ఆస్యాస్పదంగా ఉంది. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులు హాస్పిటల్ ను చూసి అసహ్యించుకునే స్థితిలో ఉంది. అసలు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది ఉన్నారా లేరా అనేటట్లు అనుమానం కూడా కలుగుతుంది. సిబ్బంది ఉ న్నట్లయితే హాస్పిటల్ పరిసర ప్రాంతాలను శానిటేషన్ వర్కర్ల ద్వారా శుభ్రం చేయలేని స్థితిలో డాక్టర్లు ఉన్నారా?. ఈ హాస్పిటల్ పై ఉన్నతాధికారులు స్పందించి హాస్పిటల్ క్షుణ్ణంగా పరిశీలించాలని సంబంధిత అధికారులపై తమ చర్యలు తీసుకోవాలని రోగులు తెలియజేస్తున్నారు.

## అంకాలమ్మ ఆలయ కుంభాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి ::::కె రాఘవ నాగలాపురం**సత్యవేడు శాసనసభ్యులు మాన్యశ్రీ కోనేటి ఆదిమూలం శుక్రవారం ఉదయం 8:30 గంటలకు నాగలాపురం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా నాగలాపురం మండలం సుబ్బనాయుడు కండ్రిగ హరిజనవాడలో నూతనంగా నిర్మించిన శ్రీ అంకాలమ్మ అమ్మవారి ఆలయ కుంభాభిషేక కార్యక్రమానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ కుంభాభిషేకం సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. కార్యక్రమానికి హాజరైన భక్తులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తితో కేవీబీపురంలో ఘనంగా బైక్ ర్యాలీ

**సుమారు 200 బైకులతో భారీ ప్రదర్శన..**

**- విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన కూరపాటి శంకర్ రెడ్డి**



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి :::కె రాఘవ** ముందస్తు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సత్యవేడు నియోజకవర్గంలోని కేవీబీపురం మండలంలో దేశభక్తి ఉట్టిపడేలా ఘనంగా తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. రాజుల కండ్రి గ్రామం నుంచి కేవీబీపురం వరకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో సుమారు 200 బైకులతో నిర్వహించిన ఈ భారీ ర్యాలీ ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ తిరంగా ర్యాలీని సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ప్రారంభించి, నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబూని, దేశభక్తి నినాదాలతో సాగిన ర్యాలీ స్థానిక ప్రజలను ఆకట్టుకుంది.అనంతరం కేవీబీపురంలోని మోడల్ హైస్కూల్, కస్తూరిబా గాంధీ పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి కూరపాటి శంకర్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం కోసం పోరాడి దేశానికి సేవలందించిన మహనీయుల త్యాగాలను విద్యార్థులకు వివరించారు. దేశభక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాల కోసం పచ్చదనాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కేవీబీపురం మండల అధ్యక్షులు మునిస్వామి యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## దారపనేని వారి నిశ్చయ తాంబూలాల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఏఎంసి చైర్మన్ చంద్రశేఖర్



**పామూరు, ఆగస్టు 14, క్రైం కౌంటర్ (ఏడుకొండలు)**కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ వాస్తవ్యులు దారపనేని కృష్ణ, సునీత దంపతుల కుమారుడు దారపనేని రూపేష్ చంద్ర, మానసల నిశ్చితార్థ వేడుకలు శుక్రవారం గుంటూరులోని ఉడ్ ల్యాండ్ హోటల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకల్లో ముఖ్యఅతిథిగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఎం సి కె దుర్గాప్రసాద్ అండ్ బ్రదర్స్, దారపనేని హరిబాబు, తిరివీధి కేశవరావు (ఆటోమొబైల్ ఫైనాన్సర్, విజయవాడ), దారపనేని జగదీష్, తిరివీధి కేశవరావు (రమా హోటల్స్, కర్నూల్), దారపనేని సూర్యనారాయణ, దారపనేని కృష్ణ,నూతంగి నారాయణ రావు, నరసింహారావు, సూర్యనారాయణ, మేడసాని ప్రసాద్ (రిటైర్డ్ టీచర్) నాగమల్లేశ్వరరావు, బాల, మేడసాని కేశవులు, చెన్నయ్య, చిన్న కృష్ణయ్య, వెంగయ్య, మేడ సాని వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

## 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలును జయప్రదం చేయండి.. గంగసాని హుస్సేన్ రెడ్డి (పామూరు మండల వైసీపీ అధ్యక్షులు)



**పామూరు, ఆగస్టు 14, క్రైం కౌంటర్ ( ఏడుకొండలు)** భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి 79 సంవత్సరాలు పూర్తి అయ్యి , 80వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా కనిగిరి నియోజకవర్గ వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు శనివారం (15 ఆగస్టు 2026) ఉదయం - 08-00 పామూరు మండలం వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో మన పామూరు మండలం వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ జరుగును.కావున రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గం,మండలంల్లో వివిధ హోదాల్లో ఉండే నాయకులూ,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ మండల పార్టీ అధ్యక్షులు , జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు,మాజీ సర్పంచులు,మాజీ వార్డు సభ్యులు,నాయకులు-కార్యకర్తలు పాల్గొని ఒక ప్రకటనలో వారు తెలిపారు.

## నల్లూరి అప్పారావు కుటుంబానికి దేవినేని ఉమా పరామర్శ



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14:**దాములూరు: టీడీపీ నాయకుడు నల్లూరి చిన్న అప్పారావు భార్య నల్లూరి సరస్వతి మృతికి మాజీ మంత్రి దేవినేని ఉ మామహేశ్వరరావు సంతాపం తెలిపారు.శుక్రవారం దాములూరులోని అప్పారావు స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.సరస్వతి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, కుటుంబానికి ఉంటామని దేవినేని ఉమా పేర్కొన్నారు.

# వరదయ్యపాలెంలో దీజీపీ "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ జరిగింది

## జాతీయ జెండాలతో కాషాయమైన వరదయ్యపాలెం వీధులు









క్రైమ్ కౌంటర్ ప్రతినిధి :::కె రాఘవ వరదయ్యపాలెం:. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.జనసేన నాయకులు పాల్గొనడం జరిగిందిమండల అధ్యక్షుడు లి. కె. దిలీప్ రాయల్ అధ్యక్షతనవరదయ్యపాలెం బస్టాండ్ నుండి ప్రారంభమైన ర్యాలీ చెంగాలమ్మ గుడి వరకు సాగింది. "భారత్ మాతా కీ జై", "వందే మాతరం" నినాదాలతో కార్యకర్తలు చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎ,దిలీప్ రాయల్ మాట్లాడుతూ అందరికీ ముందుగా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఆగస్ట్ 15న ప్రతి దీజీపీ కార్యకర్త తన ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి, కుటుంబంతో ఫోటో తీసి సరల్ యాప్ లో అప్లోడ్ చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి "హర్ ఘర్ తిరంగా" లక్ష్యాన్ని వరదయ్యపాలెంలో 100% విజయవంతం చేసామని తెలిపారు. అనంతరం జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆర్ మురళి, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బిజెపి కార్యకర్త ఆగస్ట్ 15న మీ గ్రామంలో జెండా ఎగరవేసి సరల్ వ్యాప్ లో అప్లోడ్ చేస్తూ ప్రజల్లో దేశభక్తిని చాటాలన్నారు ర్యాలీ అనంతరం అయినా చాక్లెట్లు, బిస్కెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు వేలూరు పురుషోత్తం, సీనియర్ నాయకులు, శుభ రత్నమ్మ, భాస్కర్ రెడ్డి, జనసేన జిల్లా ఉమ్మడి కార్యదర్శి తడ శ్రీనివాసులు, జనసేన కాపు సంఘం నాయకులు, పసుపులేటి విజయ్ కుమార్, రెడ్డి శేఖర్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు వేలూరు సూర్యనారాయణలిసూర్య,జిల్లా ఓబీసీ మోర్చా కమ్యూనిటీ ఇంచార్జ్ వాసు రెడ్డి, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు అన్వేష్, సుబ్రహ్మణ్యం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఏసు, ఎం జె కుమార్, నాయకులు, మాజీ, కో ఆప్షన్ నెంబర్ అజిత్,భరత్ మల్లికార్జున్ నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు....

జై హింద్ । జై భారత్ మాతా కీ జై

# జేసీ బ్రదర్స్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి..!



తాడిపత్రి ఆగస్టు 14 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్ శింగనమల నియోజకవర్గ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శుక్రవారం తాడిపత్రి పట్టణంలోని జేసీ నివాసంలో సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జేసీ సోదరులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకుని, యోగక్షేమాలను పంచుకున్నారు.అనంతరం ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, నియోజకవర్గ పరిధిలోని పలు అంశాలపై జేసీ ప్రభాకర్ రెడ్డితో శ్రావణి విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా నియోజకవర్గంలో మహిళా సాధికారత దిశగా ముందడుగు వేసేందుకు ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆయనకు వివరించారు. ఈ దిశగా మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు, మహిళల ఉన్నతికి తీసుకోవాల్సిన చర్యలపై వారి అనుభవాలను, విలువైన సలహాలను శ్రావణి అడిగి తెలుసుకున్నారు. తాజా రాజకీయ పరిణామాలపై కూడా వారి మధ్య ఆసక్తికర చర్చ జరిగింది.

# విద్యార్థులకు దేశభక్తిని తెలుపుటమే మా లక్ష్యం..

# కదిరి బాబు రంగారావు (అక్షర విద్యాసంస్థల అధినేత)

## పామూరులో ఘనంగా అక్షర విద్యా సంస్థల స్వాతంత్ర్య దినోత్సవ ర్యాలీ




పామూరు, ఆగస్టు 14 , క్రైం కౌంటర్ (ఏడుకొండలు) విద్యార్థులకు చదువుతోపాటు, దేశభక్తిని పెంపొందించుకోవటానికి శుక్రవారం పామూరు పట్టణంలో అక్షర విద్యాసంస్థల అధినేత కదిరి బాబు రంగారావు ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ త్రివర్ణ పతాకాన్ని వీధి వీధిలో ర్యాలీ నిర్వహించి దేశభక్తిని చాటారు..?స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పామూరులోని అక్షర విద్యా సంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం భారీ జాతీయ భావనతో ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రాంగణం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా ఎంతో వైభవంగా సాగింది. ఈ ర్యాలీలో విద్యార్థులు అత్యంత భారీ త్రివర్ణ పతాకాన్ని చేతులతో పట్టుకుని ప్రదర్శిస్తూ పురవీధుల్లో ఊరేగించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యూనిఫాంలో ఉన్న వందలాది మంది విద్యార్థినులు, విద్యార్థులు చేతిలో జాతీయ జెండాలు చేతబూని వందేమాతరం, భారత్ మాతాకీ జై,జై హింద్ అంటూ చేసిన దేశభక్తి నినాదాలతో పట్టణ



వీధులు మారుమోగాయి. ర్యాలీకి ముందుభాగంలో ప్రత్యేకంగా అలంకరించిన ప్రచార రథం మైకుల ద్వారా దేశభక్తి గీతాలను ప్రసారం చేస్తూ అందరిలో ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తిని, జాతీయ సమైక్యతను పెంపొందించేందుకే ప్రతి ఏటా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణ ప్రజలు విద్యార్థుల ఉత్సాహాన్ని, దేశభక్తిని చూసి విశేషంగా ప్రశంసించారు.

# విద్యార్థులు ఉన్న చోట ఉపాధ్యాయులు లేరు ఉపాధ్యాయులు ఉన్నచోట విద్యార్థులు లేరు..




క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,కందుకూరు మండల విద్యాశాఖ అధికారులు మండలంలోని పాఠశాలలను వినూత్న తరహాలో సందర్శిస్తూ పాఠశాలల్లో రోల్ కు అనుగుణంగా విద్యార్థులు ఉండాలని బోగస్ రోల్ కానీ, బోగస్ అటెండెన్స్ కానీ ఉండకుండా ప్రధానోపాధ్యాయులు చూసుకోవాలని తగు సూచనలనుచేస్తుండడం చూస్తే మండల విద్యాశాఖలో సమూల మార్పులు చేసే విధంగా విద్యాశాఖ అధికారులు అడుగులు వేయడం హర్షించదగిన విషయం. పట్టణం, మండలంలోని పలు పాఠశాలలలో కొందరు ఉపాధ్యాయులు అనధికారంగా వాలంటీర్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారని పలువురునుంచిఆరోపణలు వినిపిస్తున్నాయి. వారు చక్కగా తమ సొంత పనులనుచూసుకుంటూన్నారు. కొందరు వ్యాపారాలను చేసుకుంటూ లక్షలాది రూపాయల జీతాలను తీసుకుంటున్నారు.విద్యా శాఖ అధికారులు మండలంలోని కొన్ని సెలెక్టెడ్ పాఠశాలలకు మాత్రమే ఈ విధానాన్ని అమలు చేస్తుండడం, ఆ పాఠశాలల్లో మాత్రమే పిల్లలకు రోలుకు మధ్య వ్యత్యాసం ఉన్నదని ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి ఉన్నదని చెబుతూ బోగస్ రోల్ ను తీసి వేయించడం జరిగింది. ఈ ప్రభుత్వ విధానం కొన్ని పాఠశాలలకు మాత్రమే అనే విధంగా విద్యాశాఖ అధికారుల తీరు ఉండడం పలు విమర్శలకు

తావిస్తున్నది. ఎంఈఓ ఎం ఎన్ కే శర్మ తో సమస్య ను ప్రస్తావించగా పాఠశాలలను పరిశీలిస్తున్నామని బోగస్ రోల్ ను తొలగిస్తున్నావమని చెప్పారు. వాలంటీర్ల ద్వారా పాఠశాలలను నడుపుతున్న ఉపాధ్యాయులపై చర్యలను తీసుకుంటామని చెప్పారు. మండలంలోని అన్ని పాఠశాలలకు ఈ విధానాన్ని వర్తింపజేస్తూ అన్ని పాఠశాలల పట్ల సమ భావంతో ఉంటూ రాజకీయ, సామాజిక, వర్గ విభేదాలు లేకుండా నిష్పక్షపాతంగా అధికారులు పాఠశాలలను తనిఖీ చేసి బోగస్ రోల్ బోగస్ అటెండెన్స్ ను కట్టడి చేస్తూ విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసే విధంగా చర్యలను తీసుకోవాలని సదరు మండల ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో మల్టీనేషనల్ కంపెనీ ఐ-స్పేషియల్ కార్యకలాపాలకు శ్రీకారం

క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్:చదువుతోపాటే ఉద్యోగ అనుభవాన్ని అందించే మరో కీలక అడుగు ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో పడింది. అమెరికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నెదర్లాండ్స్ వంటి దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న మల్టీనేషనల్ కంపెనీ ఐ-స్పేషియల్ టెక్నో సొల్యూషన్స్ రాష్ట్రంలో తన కార్యకలాపాల విస్తరణకు ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీని కేంద్రంగా ఎంచుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో తన తొలి బ్రాంచ్ కార్యాలయాన్ని కళాశాల ప్రాంగణంలోనే ఏర్పాటు చేయనుంది.ఈ నేపథ్యంలో సంస్థ సీఓఓ బృందం ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో ప్రత్యేకంగా క్యాంపస్ నియామక ప్రక్రియ నిర్వహించింది. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన విద్యార్థులు రాత పరీక్ష, బృంద చర్చ, వ్యక్తిగత ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన 17 మంది విద్యార్థులను ఇంటర్న్‌గా ఎంపిక చేశారు.ఎంపికైన విద్యార్థులు కళాశాలలో చదువుకుంటూనే సంస్థ చేపట్టే ఐఓటీ, ఏఐ ఆధారిత ప్రత్యక్ష ప్రాజెక్టుల్లో పనిచేసే అవకాశం పొందనున్నారు. విద్యతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందుతూ స్టైపెండ్ అందుకోనున్నారు. శిక్షణా కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన వారికి ప్రతిభ ఆధారంగా ఏడాదికి రూ.7 లక్షల వరకు వేతన ప్యాకేజీతో ఉద్యోగం కల్పించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. దీంతో విద్యార్థులకు కళాశాల ప్రాంగణంలోనే "చదువుతో పాటు సంపాదన" అనే విధానంలో విద్యను అభ్యసిస్తూ పరిశ్రమ అనుభవాన్ని సొంతం చేసుకునే అవకాశం లభించనుంది.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, అమెరికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నెదర్లాండ్స్ వంటి దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న అంతర్జాతీయ సంస్థ ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ ప్రాంగణంలోనే కార్యకలాపాలు ప్రారంభించడం గర్వకారణమన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవడంతో పాటు ప్రపంచ స్థాయి



పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ, నాణ్యమైన విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడమే కళాశాల లక్ష్యమన్నారు. శిక్షణ, స్టైపెండ్, ప్రత్యక్ష ప్రాజెక్టుల అనుభవం, అనంతరం ఉద్యోగ అవకాశం వంటి ప్రయోజనాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని తమ వృత్తి జీవితాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు.ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ప్లేస్‌మెంట్ విభాగం ప్రతినిధులు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందించి, ఐ-స్పేషియల్ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలనుతెలిపారు.

# దసరాకు భక్తులకు మెరుగైన వసతులు

## దుర్గగుడి అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీ కేశినేని చిన్ని



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14:బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) శుక్రవారం పరిశీలించారు. ఆలయ ఈఓ సీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ట్రస్ట్‌బోర్డు సభ్యులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ప్రారంభోత్సవానికి సిద్ధమైన నూతన అన్నదాన భవనం, ప్రసాదం తయారీ కేంద్రాలను పరిశీలించారు.

# ఎన్టీఆర్, దామచర్ల విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్





**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు** ,జరుగుమల్లి మండలం లోని దావగూడూరు గ్రామంలో ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు యువత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు , నరసరావు పేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు , మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు , మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య దర్శి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ లతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు నటనలో నే కాకుండా, పేదవారికి కూడు గూడు ఏర్పరిచి వారి హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయాడని అన్నారు. మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు కొండేపి నియోజకవర్గానికి అనేక సేవలందించి కొండేపి నియోజకవర్గ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని, నిరాడంబరతకు,నేటి రాజకీయ నాయకులకు ఆయన ఆదర్శప్రాయుడని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను ఘనంగా సన్మానించారు. అంతకుముందు గ్రామంలో విగ్రహావిష్కరణకు వచ్చిన నాయకులను భారీగా ఊరేగింపు నిర్వహించుకుంటూ తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోకూరి రవిబాబు, బెల్లం జయంత్ బాబు, స్థానిక నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రూ1.26 కోట్ల తో నిర్మించిన తారురోడ్డు, బ్రిడ్జి ప్రారంభం -ఎం ఎల్ ఏ ఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**రాకపోకలకు వీలుగా, కందుకూరు పట్టణం చుట్టూ వాగులపై బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతిపాదనలను తయారు చేసి పంపించామనిఎమ్మెల్యే ఇంటూరినాగేశ్వరరావు వెల్లడించారు.దివివారిపాలెం వెళ్లే రోడ్డులో ఆదిఆంధ్రకాలనీ వద్ద ఉప్పువాగుపై 1.10 కోట్లతో నిర్మించిన బ్రిడ్జి, 16.5 లక్షలతో నిర్మించిన తారురోడ్డును శుక్రవారం ఆయన ప్రారంభించారు. పట్టణంలో నుంచి చుట్టుగుంట, ఆనందపురం, కొండముడుసుపాలెం గ్రామాలకు వెళ్లే మార్గాలలో వంతెనలు లేకపోవడం వల్ల, వర్షాల సమయంలో వాగుల వద్ద ప్రయాణాలకు ఇబ్బందిగా ఉంటుందన్నారు. ఆయాచోట్ల వంతెనల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే నిధులు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. అమృత్ 2.0 పథకం ద్వారా, 30 కోట్ల రూపాయలతో మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలన్నిటికీ రామతీర్థం తాగునీటి సరఫరాకు పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. సుమారు 6 వేల కుళాయి కనెక్షన్లు ఇవ్వబోతున్నామని, 30 ఏళ్ల పాటు తాగునీటి సమస్య ఉండబోదని వివరించారు. గడిచిన రెండు దశాబ్దాలలో కందుకూరు పట్టణ పరిధిలో ఇంత పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుండడం పట్ల అన్నివర్గాల ప్రజల్లో చర్చ జరుగుతోందని అన్నారు. రాబోయే మూడేళ్లలో ఇంకా అనేక మంచి కార్యక్రమాలు చేపట్టి, ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ ఎమ్మెల్యేగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని వార్డులలో గెలుపు జెండా ఎగరేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.అనూష, డిఈ గణపతి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పట్టణ మాజీ అధ్యక్షులు కంద్రా మాల్యాద్రి, పిడికిటి వెంకటేశ్వర్లు, వార్డు అధ్యక్షులు చుండూరి మాల్యాద్రి, కోటేశ్వరరావు, అన్నక్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, ప్రధాన కార్యదర్శి దూదిపల్లి అఖిల, నియోజకవర్గ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, నల్లూరి సుబ్బారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# మైలవరంలో సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14:** లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు జరుగుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్, రాధిక ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో పోటీలు నిర్వహిస్తున్నారు.టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం సందర్శించి క్రీడాకారులను అభినందించారు.రాష్ట్రవ్యాప్తంగా 24 జట్లు పాల్గొనగా.. నాలుగు జట్లు సెమీఫైనల్‌కు అర్హత సాధించాయి.క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు.చిన్న వయసు నుంచే యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.

## అదనపు తరగతి గదుల భవనాలను నిర్మించరా!



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణం లోని మహాదేవపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో అర్ధవంతరముగా నిలిచిన గది భవనాలను నిర్మించాలని పలువురు కోరుతున్నారు. నాడు నేడు రెండో విడతలో పది లక్షలు, మూడో విడత లో 15 లక్షలు ముంజరయ్యాయి. 60 మంది విద్యార్థులు నమోదు కాగా 50 మంది విద్యార్థులు హాజరవుతుంటారు. ఐదుగురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విధులను నిర్వహిస్తూ ఉంటారనీ హెచ్ఎం ఎం.రోహిణి తెలిపారు. పాఠశాల భవనాలను నిర్మిస్తే విద్యార్థులకు చదువుకోడానికి అనుకూలంగా ఉంటుందన్నారు.

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు వినతి. ..

దివి వారిపాలెం ఎస్టీ కాలనీ నుంచి రోజు 15 మంది విద్యార్థులు చదువు లేని మొత్తం వస్తుంటారు. ఉపాధ్యాయులు సొంతంగా నగదు ద్వారా ఆటో ద్వారా విద్యార్థులను పాఠశాలకు తీసుకొస్తుంటారు. ది వి వారి పాలెం నుంచి కందుకూరుకు ఆయా పాఠశాలలకు విద్యార్థులు రాకపోకలు చేస్తుంటారు.ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరావుఅను కలిసి ఆర్టిసి బస్సును నడపాలని ఆయనకు తెలియజేస్తామని హెచ్ఎం రోహిణి తెలిపారు.

# అంధకారంలో మోపాడు

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి,**మండలంలోని మోపాడు గ్రామంలో గత వారం రోజు నుంచివీధి దీపాలు వెలగడశీ లేదు. దీంతో రాత్రి వేళలలోరాకపోకలను చేయాలంటే వాహన చోదకులు నానా అగచాట్లు పడుతున్నారు. పలుమార్లు సమస్య ను అధికారులకు తెలిపిన అప్పటికి ఫలితం లేదని గ్రామ ప్రజలువాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి దీపాలను వెలిగే విధంగా చర్యలను చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# విన్నపాలను వినవలె!



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణం లోని ఆది ఆంధ్ర కాలనీ లో డోర్ టు డోర్ కార్యక్రమము శుక్రవారం రాత్రి జరిగింది. ఎమ్మెల్యేఇంటూరి.నాగేశ్వరరావు వచ్చిన సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తరఫున మన కాలనీకిసంబంధించినటువంటి కొన్ని పెండింగులో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలనుగురించి మాట్లాడి వినతి పత్రమును అందజేశారు.కమ్యూనిటీ హాల్ . డిజిటల్ లైబ్రెరీ బ్రిడ్జి దగ్గర నుండి అది ఆంధ్ర కాలనీ వరకు సీసీ రోడ్ .కు సానుకూలంగాస్పందించారు. ఎమ్మెల్యే కు ఏఐఎస్ఎఫ్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలను తెలియ జేశారు.

# తక్కువ ధరకే నాణ్యమైన సరుకులు



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14:** ప్రజలకు నాణ్యమైన నిత్యావసర సరుకులను బహిరంగ మార్కెట్ ధరల కంటే తక్కువకే అందించేందుకు 'మీ మార్ట్'లను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో బాంబే కాలనీ, రాధానగర్‌లోని రెండు 'మీ మార్ట్'లను ప్రారంభించనున్నట్లు చెప్పారు.కందిపప్పు, మినపప్పు, పంచదార, వంటనూనె, కారం, చింతపండు తదితర 64 రకాల నిత్యావసర సరుకులు తక్కువ ధరకే అందుబాటులో ఉంటాయన్నారు.ప్రతి నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా రెండు షాపులను ప్రారంభిస్తున్నామని, భవిష్యత్తులో వాటిని ఆధునిక 'మీ మార్ట్'లుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.నాణ్యత.. తక్కువ ధర.. పారదర్శక సరఫరా లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని బొండా ఉమా పేర్కొన్నారు.

## ఈ నెల 28న భద్రకాళి వీరభద్ర స్వామి ఆలయంలో రక్షాబంధన్, హరికథ వేడుకలు..!



**పెద్దవడుగూరు ఆగస్టు 14 : క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** శ్రావణ మాస వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 28వ తేదీన శ్రావణ పౌర్ణమి (రాఖీ పౌర్ణమి) సందర్భంగా శ్రీ శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు మరియు స్వామివారి భక్తులు తెలిపారు.ఆ రోజు సాయంత్రం 4:45 గంటలకు ఆలయ ప్రాంగణంలో సోదర సోదరీమణుల రక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా జరగనుంది. “నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష, మన ఇద్దరికీ వీరభద్ర స్వామి రక్ష” అనే ఆధ్యాత్మిక భావనతో భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ వీరభద్ర స్వామివారి దివ్య ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.అనంతరం సాయంత్రం 6:45 గంటల నుండి ‘భాగవతారిణి’, డాక్టరేట్ గ్రహీత సప్ప భారతి చే ప్రత్యేక హరికథా కాలక్షేపం నిర్వహించబడుతుంది. భక్తాదులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు విజ్ఞప్తి చేశారు...

## ఇంద్రకీలాద్రిపై శ్రావణ శుక్రవారం భక్తుల రద్దీ

### ప్రత్యేక పూల అలంకరణ.. వైభవంగా కుంకుమార్చనలు





**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14::** ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రావణ మాస మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రావణ మాసం తొలి శుక్రవారం కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే క్యూ లైన్లలో వేచి ఉండి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.అమ్మవారి మూలవిరాట్‌తో పాటు ఉపాలయాలు, అంతరాలయాలను రంగురంగుల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ఈఓ సీనా నాయక్ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. స్కానింగ్ పాయింట్ల వద్ద రద్దీ నియంత్రణ, క్యూ లైన్లు వేగంగా కదిలేలా చర్యలు తీసుకున్నారు.

# సేంద్రియ సాగుతో రైతులకు అధిక లాభాలు

### రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి: ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్








**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14:** సేంద్రియ వ్యవసాయంతో భూసారం కాపాడటంతో పాటు రైతులకు అధిక లాభాలు పొందే అవకాశం ఉందని మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. వెలగలేరులోని చనమోలు వెంకట్రావు కళ్యాణ మండపంలో భారతీయ కిసాన్ మోర్చా ఎన్టీఆర్ జిల్లా, కృష్ణి విజ్ఞాన కేంద్రం--గరికపాడు ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు.రైతులు రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగాన్ని క్రమంగా తగ్గించి సహజ పద్ధతుల్లో పంటలు సాగు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సేంద్రియ ఉత్పత్తులకు మార్కెట్‌లో ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో నాణ్యమైన పంటల ద్వారా మెరుగైన ధరలు పొందవచ్చన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, వ్యవసాయ పరికరాల రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధునిక సాంకేతికత, శాస్త్రీయ పద్ధతులపై అవగాహన పెంచుకుని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.

సదస్సులో వ్యవసాయ నిపుణులు నేల ఆరోగ్యం, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణ, సేంద్రియ సాగు విధానాలు, ప్రభుత్వ రాయితీలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ మోర్చా, బీజేపీ, టీడీపీ నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# కళ్లకు కనిపించి.. మనసును కదిలించిన ఛాయాచిత్రాలు

### ఫొటోగ్రఫీ పోటీల్లో 27 ఉత్తమ ఫొటోలు ఎంపిక





**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14:**ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో 221 ఎంట్రీలు వచ్చాయి.ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, వారసత్వం, పర్యాటకం, యువత, పీ4, ఆర్థికాభివృద్ధి, సంక్షేమం, ఉత్తమ న్యూస్ పిక్చర్ విభాగాల్లో 27 ఉత్తమ ఛాయాచిత్రాలను జ్యూరీ ఎంపిక చేసింది.ఛాయాచిత్రాలు ఆలోచనలు రేకెత్తించేలా, కళాత్మక సందేశాన్ని అందించేలా ఉన్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సంస్కృతి, వారసత్వం, పర్యాటక విభాగంలో వైవీవీ సత్యనారాయణ, యువత, పీ4, ఆర్థికాభివృద్ధి, సంక్షేమ విభాగంలో జీఎన్ రావు, ఉత్తమ న్యూస్ పిక్చర్‌లో కేవీఎస్ గిరి ప్రథమ బహుమతులు సాధించారు.మూడు విభాగాల్లో ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పలువురు ప్రోత్సాహక బహుమతులకు ఎంపికయ్యారు.ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమంలో విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేయనున్నారు. ఫొటో జర్నలిస్టులతో పాటు స్టూడియో, ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లను భవిష్యత్ పోటీల్లో పెద్దఎత్తున పాల్గొనేలా ప్రోత్సహిస్తామని కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, ఆర్డీవో వెన్నెల శ్రీను, జ్యూరీ సభ్యులు, పీఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సన్నద్ధం

### నేడు జాతీయ జెండాను ఆవిష్కరించనున్న మంత్రి నారా లోకేష్





**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14:** ఎన్టీఆర్ జిల్లాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సింగ్‌నగర్‌లోని మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో శనివారం నిర్వహించనున్న వేడుకల్లో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పతాకావిష్కరణ చేయనున్నారు.వేడుకలకు సంబంధించి శుక్రవారం నిర్వహించిన ఫుల్‌డ్రెస్ రిహార్సల్స్‌ను కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు పరిశీలించారు. పోలీస్ బైక్ విన్యాసాలు, పోలీస్ పెరేడ్, వందన స్వీకరణ, సిద్ధార్థ కళాశాల మహిళల డ్రమ్స్ ప్రదర్శన ఆకట్టుకున్నాయి.వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించే శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. సాంస్కృతిక కార్యక్రమాలు, డ్రమ్స్, పోలీస్ విన్యాసాలతో వేడుకలను రాష్ట్రస్థాయి కార్యక్రమాలను తలపించేలా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.ప్రజలు, విద్యార్థులు

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

PRGI : APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 257 క్రిష్ణా శనివారం 15- 08 - 2026 పేజిలు : 4 వెల. 2



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349




## ఎంపీఎం ఫార్మసీ విద్యార్థినుల క్రీడా ప్రతిభ



క్రైమ్ కౌంటర్:నరసరావుపేట. (ఇంచార్జ్.- జి.ఎం.కె. గాంధీ.)–పల్నాడు జిల్లా వినుకొండలోని గుడ్ షెఫర్డ్ స్కూల్‌లో నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్ అండర్–23 షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో నరసరావుపేటకు చెందిన ఎం.ఎ.ఎం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థినులు పి.యామిని, రమ్యల జోడీ అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ ఘన విజయం ద్వారా ఈనెల 19వ తేదీన తిరుపతి,లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు వీరు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థినులను ఘనంగా అభినందించిందిచారు . ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థినుల క్రమశిక్షణ, పట్టుదలను ప్రత్యేకంగా ప్రశంసించారు.కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు మరియు కళాశాల డైరెక్టర్ దరువురి శ్రావ్య పృథ్వీరాజ్ విద్యార్థినులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ వారిని నిరంతరం ప్రోత్సహించి సరైన శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులు కె.సన్నీ డేనియల్ కృషిని కొనియాడారు.తమ సంస్థలో చదువుతో పాటు క్రీడలు,ఇతర కార్యకలాపాలలో విద్యార్థులు రాణించేలా నిరంతరం ప్రోత్సాహం అందిస్తామని వారు స్పష్టం చేశారు.అధ్యాపక బృందం కూడా విద్యార్థినులకు అభినందనలు తెలుపుతూ తిరుపతిలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా వీరు అద్భుతంగా రాణించి కళాశాలకు మరింత మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# బీజేపీ పాలనలో దళితులకు అవమానాలు.

### రాజ్యాంగ పాలనను కాదని దేశాన్ని మనువాదం వైపు తీసుకెళ్తున్నారు– అలెగ్జాండ ర్ సుధాకర్.




క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట. ఇంచార్జ్.(జి.ఎం.కె. గాంధీ.)–ఏఐసీసీ,ఏపీసీసీ పిలుపు మేరకు ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేకు జరిగిన అవమానాన్ని తీవ్రంగా ఖండిస్తూ పల్నాడు జిల్లా నరసరావుపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు బీజేపీ ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నిరసన నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ హల్ద్వానీలోని రామ్‌లీలా మైదానంలో మల్లికార్జున ఖర్గే ప్రజాసభలో ప్రసంగించిన అనంతరం ఆ వేదికను కొందరు గంగాజలంతో శుద్ధి చేయడం అత్యంత హేయమైన,కులవివక్షతో కూడినచర్య అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నో దశాబ్దాలుగా ప్రజాసేవలో ఉంటూ కేంద్ర మంత్రిగా,ఎంపీగా, ఎమ్మెల్యేగా విశేష సేవలందించిన ఒక సీనియర్ దళిత నాయకుడిపై ఇలాంటి వివక్ష చూపడం దుర్మార్గమన్నారు. ఈ ఘటనపై ఖర్గే స్వయంగా రాజ్యసభలో ఆవేదన వ్యక్తం చేస్తూ ఇది తనకు అంటరానితనాన్ని గుర్తుచేసిందని చెప్పడం దేశ ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం సమానత్వం, అంటరానితనం నిర్మూలనను స్పష్టం చేస్తుంటే బీజేపీ మాత్రం దేశాన్ని మనుధర్మ శాస్త్రం, ఆటవిక రాజ్యం వైపు తీసుకెళ్లేందుకు కుట్ర పన్నుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపీ పాలనలో దళితులు, మైనారిటీలు,మహిళలపై అణచివేతలు,దాడులు, అత్యాచారాలు,అక్రమ కేసులు నిత్యకృత్యమయ్యాయని మండిపడ్డారు.ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ ఇంచార్జి బోయపాటి రామాంజనేయులు, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్.ఎం. బాషా,ఎస్సీ సెల్ అధ్యక్షులు కంచెర్ల ఇమ్మాన్యుయేల్, సీనియర్ నాయకులు మొలత్రాటి ప్రవీణ్,అల్లం సుబ్బారావు, చిన్న గురువులు, ఆరిఫ్, ఆకవరపు పూర్ణచంద్రరావు, సుభాని,న్యాయవాదులు సునీల్ సింగ్,కిషోర్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## గొల్లపూడిలో ఇంటింటికీ తెలుగు దేశం



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14: గొల్లపూడిలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు.రాక పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతు అప్పుల పాలు కావాల్సి వస్తుందని అన్నారు. చవుడు భూములలో జిప్సం వేసుకున్నట్లయితే మినుము, పెసర పంటల లాంటివి సులభంగా తీసుకోవచ్చని, అంతేకాక చౌడు నెలల్లో రేగు, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటలు కూడా వేసుకునేందుకు అవకాశం ఉందని, ఈ దిశగా రైతులు ఆలోచించి ఆరుతడి పంటలు ,ఉద్యాన పంటలు వేసుకునేలా చూడాల్సిందిగా ఆయన వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్,వ్యవసాయ సహాయ సంచాలకులు విజయేందర్ రెడ్డి, సన్నీ రాజ్, గిరిరాజు ,ఏవోప్రజలు తెలిపిన సమస్యలను సావధానంగా విని, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లా టీడీపీ కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ

### ఏడాదిలో నిర్మాణం పూర్తి చేసి పార్టీ శ్రేణులకు అందుబాటులోకి తెస్తాం: గద్దె అనురాధ





క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14: ఆటోనగర్‌లో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ అధ్యక్షతన ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ.. కేంద్ర తెలుగుదేశం పార్టీ సూచనలు, సలహాలతో, పార్టీ అందించిన నమూనా ప్రకారం జిల్లా కార్యాలయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. సుమారు ఏడాది కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేసి జిల్లా ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.జిల్లాలో పార్టీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు నూతన కార్యాలయం ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉండేలా అన్ని సౌకర్యాలతో కార్యాలయ నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్, తంగిరాల సౌమ్య, శ్రీరామ్ తాతయ్య, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ఉండవల్లి శ్రీదేవి, కొమ్మారెడ్డి పట్టాభి, ఎం.కె. బేగ్, నాగుల్ మీరా, బాలకోటయ్య, గొట్టుముక్కల రఘురామ్, దూండి రాకేష్, ఎరుబోతు రమణ, ఫరూక్ సుబ్లీ, ఈశ్వర్‌తో పాటు రాష్ట్ర, పార్లమెంట్ కమిటీ సభ్యులు,,మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విప్లవ యోధుడు రాయల చంద్రశేఖర్ ఆగస్టు 16న స్మారక పుస్తకావిష్కరణ సభ



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14: విప్లవ యోధుడు ఆదర్శ కమ్యూనిస్టు రాయల చంద్రశేఖర్ పుస్తకావిష్కరణ సభ ఆగస్టు 16న ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు చంద్రశేఖర్ జీవిత సహచరి రాయల విమల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.....

విప్లవం అంటే విందు భోజనం కాదు. విప్లవ ప్రేమ అంటే విహారాలు, విరహాలు, సరదాలు కాదు. ముళ్లూ, రాళ్లూ, అవాంతరాలూ ఉంటాయని తెలిసినా, ప్రాణాన్ని కాపాడుకోవడానికి కాదు---ప్రాణాన్ని అర్పించడానికి సిద్ధపడి, నూనూగు మీసాల నవయవ్వనంలోనే అడవుల్లోకి దూకిన యువకుడు రాయల చంద్రశేఖర్.

అమ్మ అమాయకంగా పెట్టిన 'చంద్రశేఖర్' అనే పేరును, ఆజాద్ చంద్రశేఖర్ స్ఫూర్తితో తన జీవితానికే అర్థంగా మార్చుకున్న విప్లవ యోధుడు ఆయన. రాయల గోపాలకృష్ణయ్య--రాంబాయమ్మల ముద్దుల కొడుకు. అప్పయ్య, సుభాష్ చంద్రబోస్, నాగేశ్వరరావుల సోదరుడు. పోరాటాన్ని వారసత్వంగా స్వీకరించి, యాభై ఏళ్ల పాటు విప్లవోద్యమంలో అవిశ్రాంతంగా నడిచిన మనిషి.

ప్రేమించి పెళ్లాడిన జీవిత సహచరి విమలతో పాటు, కొడుకు పావెల్, కోడలు కీర్తి, మనవలు అపూర్వకృష్ణ, ఆజాద్‌కృష్ణలను కూడా తన విశ్వాసాల బాటలో నడిపించిన ఆదర్శనీయుడు. తన కుటుంబాన్నే సమాజ మార్పు ప్రయాణంలో భాగస్వాములను చేసిన విప్లవ ప్రేమికుడు.

ఇంత సుదీర్ఘ పోరాటం తర్వాత, అలసి సొలసి ఒక "భగ్న విప్లవ ప్రేమికుడిగా" ఆయన నిష్క్రమణ ఒక వ్యక్తి విషాదం మాత్రమే కాదు---విప్లవోద్యమాలకు ఒక హెచ్చరిక.

ఆయన మరణం ఒక మానని గాయం.

ఆయన జీవితం ఒక అనుభవాల భాండాగారం.

ఆయన నిష్క్రమణ ఒక ప్రశ్న.

మనిషి కోసం సమాజాన్ని మార్చాలనుకునే మనం---

మనిషిని కోల్పోకుండా ఉండేందుకు మనలో ఏమి మార్చుకోవాలి?

చంద్రశేఖర్ జీవితాన్ని స్మరించడం మాత్రమే ఆయనకు నివాళి కాదు. ఆయన అనుభవాల నుంచి నేర్చుకుని, మానవీయ విలువలతో సమాజ మార్పు కోసం పోరాడటమే ఆయనకు నిజమైన నివాళి.

ఈ నేపథ్యంలో విప్లవ యోధుడు రాయల చంద్రశేఖర్ స్మారకంగా పుస్తకావిష్కరణ సభను ఆయన జీవిత సహచరి రాయల విమల, కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల ఆధ్వర్యంలో 2026 ఆగస్టు 16వ తేదీన ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నారు.

ఈ సభకు ప్రముఖ పత్రికా సంపాదకులు సతీష్ చందర్ ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఈ సందర్భంగా పలు విప్లవ, వామపక్ష పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని రాయల చంద్రశేఖర్ జీవితం, ఆయన సుదీర్ఘ విప్లవ ప్రస్థానం, అనుభవాలు, ఉద్యమ జీవితంలోని మానవీయ కోణాలపై ప్రసంగిస్తారు. కావున ప్రజలు,ప్రజాస్వామికవాదులుఅభ్యుదయవాదులు, మిత్రులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ పుస్తకావిష్కరణ సభను విజయవంతం చేయాలని కోరుతున్నాము.

# శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14: :శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి వెంకటలక్ష్మి, నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బొబ్బిళ్ళ మురళి గురుస్వామి తో పాటు పాలకమండలి ధర్మకర్తలచే ప్రమాణ స్వీకారం చేయించారు. ?ప్రమాణ స్వీకారం చేసిన నూతన ధర్మకర్తలు వర్కల రవి గౌడ్, ఆవుల యేసు యాదవ్, దాడి యశ్వంత్ రెడ్డి, గగులోతు అరుణ నాయక్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పబ్బు రాజు గౌడ్, వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, స్థానిక కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపారస్తులు, భక్తులు, శ్రేయోభిలాషులు



పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకమండలికి శుభాకాంక్షలు తెలిపారు.

# శాకాంబరీ దేవిగా చిట్యాల కనకదుర్గమ్మ

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14: శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయంలో అమ్మవారిని శాకాంబరీ దేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీ సమేతంగా పాల్గొన్నారు ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.పంచామృతాలతో అమ్మవారికి అభిషేకం, గణపతి పూజ, మండపారాధన, గోపూజ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఆలయానికి చేరుకుని అమ్మవారికి వడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. శ్రావణమాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్న ఆలయ చైర్మన్, డైరెక్టర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీత రమేష్, వైస్ చైర్‌పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ప్రధాన అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దులపురి కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య యాదవ్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగయ్య, జిట్ట సాయిలు, బెలిదే సత్యనారాయణ, ఆలయ అధికారి ఏనుగు నరసింహారెడ్డితో పాటు పలువురు నాయకులు, భక్తులు, పట్టణ ప్రముఖులు, సేవకులు పాల్గొన్నారు.

# సాయి నగర్‌లో డ్రైనేజీ సమస్యలపై బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ పర్యటన

క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14: సాయి నగర్ కాలనీలో గత కొద్ది రోజులుగా డ్రైనేజీలు నిండిపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్నట్లు స్థానికుల నుంచి ఫిర్యాదులు రావడంతో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ శుక్రవారం కాలనీలో పర్యటించారు. స్థానిక కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి సమస్యను పరిశీలించారు.ఈ సందర్భంగా సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ.. సాయి నగర్ మెయిన్ రోడ్డుతో పాటు దానికి అనుసంధానంగా ఉన్న రోడ్డులో సుమారు ఒక అడుగు వెడల్పుతో కొత్త భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. త్వరలోనే నిధులు మంజూరు చేయించి డ్రైనేజీ పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.అప్పటివరకు కాలనీలో మురుగు సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జలమండలి డీజీఎం

# బోరు బావుల తవ్వకాలకు అనుమతులు తప్పనిసరి.

## అనుమతులు లేకుండా బోర్లు వేస్తే చర్యలు తప్పవు.

## భూగర్భ జలాల పరిరక్షణకు నిబంధనలు పాటించాలి: తహసిల్దార్ విజయ్‌కుమార్.



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14: బోరు బావుల తవ్వకాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని చిట్యాల తహసిల్దార్ విజయ్‌కుమార్ హెచ్చరించారు. మండల పరిధిలో బోరు బావులు తవ్వే రిగ్ డ్రిల్లర్ల యజమానులతో శుక్రవారం సమావేశం నిర్వహించిన ఆయన.. భూగర్భ జలాల సంరక్షణకు ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.బోరు బావుల తవ్వకాలకు ముందుగా సంబంధిత శాఖల నుంచి అనుమతులు పొందాలని తెలిపారు. గ్రౌండ్‌వాటర్ డిపార్ట్‌మెంట్ నిబంధనల ప్రకారం ప్రతి బోరుకు నిర్ణీత రుసుము చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. బోరు తవ్వకానికి సంబంధించిన వివరాలను అధికారులకు సమర్పించడంతో పాటు భూగర్భ జలాల వినియోగంపై ప్రభుత్వం అమలు చేస్తున్న వాల్టా చట్ట నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.అనుమతులు లేకుండా బోర్లు వేయడం, నిబంధనలకు విరుద్ధంగా భూగర్భ జలాలను వినియోగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని తహసిల్దార్ విజయ్‌కుమార్ హెచ్చరించారు. భూగర్భ జలాల పరిరక్షణకు రిగ్ డ్రిల్లర్లు, రైతులు, ప్రజలు సహకరించాలని కోరారు.

# గైరన్ తండాకు నిజమైన అభివృద్ధి ప్రారంభం

## రహదారి నిర్మాణంతో తండావాసుల కష్టాలకు త్వరలో చెక్.. ఎమ్మెల్యే సంజీవరెడ్డి

క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14:నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండలం వాంగ్ధల్ గైరన్ తండా (డబ్ల్యూ)కు రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి, సబ్ కలెక్టర్ శ్రీమతి ఉమ హారతి భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ట్రాక్టర్‌పై తండాకు వెళ్లి, నిర్మించనున్న వంతెన, రహదారి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. గత ఏడాది తండాను సందర్శించినప్పుడు రహదారి దుస్థితిని స్వయంగా గుర్తించానని, కొన్ని సాంకేతిక కారణాలు, కాంట్రాక్టర్ల వల్ల పనుల్లో జాప్యం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇకపై ఎలాంటి ఆలస్యం లేకుండా పనులను పూర్తి చేసి వచ్చే ఏడాది నాటికి రహదారిని అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని దెబ్బతిన్న రహదారులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని, గైరన్ తండాలో విద్యుత్, తాగునీటి సమస్యలను కూడా పరిష్కరిస్తామని చెప్పారు. గ్రామపంచాయతీ నుంచి రూ.4,000 డీడీ చెల్లిస్తే తండాకు అవసరమైన 10 విద్యుత్ స్తంభాలతో పాటు విద్యుత్ సామగ్రిని అందించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రహదారి కోసం భూములు ఇచ్చిన రైతులను ఎమ్మెల్యే సన్మానించి, వారి సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. రహదారి నిర్మాణానికి భూమిపూజ జరగడంతో తండావాసులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమ రహదారి కల నెరవేరుతుండటం సంతోషంగా ఉందని తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో రోడ్డు, విద్యుత్, తాగునీటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తుండటంపై కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తండావాసులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిషేధిత భూముల సమస్యలు పరిష్కరిస్తాం : సీఎం రేవంత్ రెడ్డి



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14: శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించడంతో పాటు గోకుల్ ప్లాట్స్, ప్రజయ్ మెగా పోలీస్ అపార్ట్‌మెంట్స్, మహేంద్ర అశ్విత అపార్ట్‌మెంట్స్, సైప్రస్ ఫామ్ విల్లాస్‌లో ఇళ్ల రిజిస్ట్రేషన్లకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డిని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు.వినతిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. నిషేధిత జాబితా (22-ఏ)లో చేరిన భూములకు సంబంధించి హక్కుదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఎం భరోసా ఇచ్చారు. సంబంధిత సర్వే నంబర్లకు బై-నంబర్లు కేటాయించి హక్కుదారుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.భూములు కొనుగోలు చేసిన హక్కుదారుల స్థలాలు ఎక్కడికీ పోవని సీఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించి సర్వే నంబర్‌లోని వె ఉన్నాయని తెలిపారు. కోర్టు కేసుల్లో ఉన్న స్థలాలను మినహాయించి, మిగిలిన భూములకు బై-నంబర్లు కేటాయించి సమస్యలను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు.

## పారిశుధ్య సిబ్బందికి నూతన దుస్తులు పంపిణీ.-సర్పంచ్ గర్దాసు విక్రమ్




**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14:**రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణలో కీలకంగా పనిచేస్తున్న సిబ్బందికి నూతన దుస్తులు, గ్లౌజులు, మాస్కులు తదితర సానిటరీ సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గర్దాసు విక్రమ్ మాట్లాడుతూ.. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచడంలో పారిశుధ్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సిబ్బంది విధులు నిర్వహించే సమయంలో రక్షణ, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన సామగ్రిని అందజేసినట్లు తెలిపారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని సిబ్బందికి సూచించారు. గ్రామ పరిశుభ్రతకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

కార్యక్రమంలో ఉపసర్పంచ్ జయసుధ స్వామి, పంచాయతీ కార్యదర్శి వీసం నరేందర్, వార్డు సభ్యులు కంబాలపల్లి సత్తయ్య, రాధారపు మహేశ్, వరికుప్పల స్వామి, నాగలక్ష్మిరాజు, కప్పల మంగమ్మ రాజు, పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# - భార్య భర్తల హత్య కేసును 24 గంటల్లో ఛేదించిన పోలీస్.

- సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక ఆధారాలతో నిందితుల గుర్తింపు.
- ఇద్దరు నిందితుల అరెస్ట్.

నిందితులు

ఏ1.. ఎండి షరీఫ్ 23 సంవత్సరాలు కానిస్టేబుల్, మోతే పోలీస్ స్టేషన్.. నివాసం సూర్యాపేట టౌన్.

ఏ2..జిల్లేపల్లి సుందర్ మోతే గ్రామం.

జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు దర్యాప్తు, అరెస్ట్ వివరాలు వెల్లడించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్ గారు.



సూర్యాపేట్ జిల్లా పరిధిలోని, మోతే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన భార్య భర్తల జంట హత్యల కేసుకు సంబంధించి నేరానికి పాల్పడ్డ వారిని 24 గంటల్లోనే గుర్తించి అరెస్ట్ చేశాం అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్ గారు తెలిపారు. మోతే మండల కేంద్రం జాతీయ రహదారి పక్కన మృతిదేహాలను పాక్షికంగా పూడ్చిపెట్టారు అని గురువారం ఉదయం స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న వెంటనే కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సీఐ రామ కృష్ణ రెడ్డి, స్థానిక ఎస్ఐ లచ్చి రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని స్థానిక గ్రామ అధికారితో కలిసి మృతి దేహాలను వెలికి తీసి గుర్తించడం జరిగినది. ఎస్పీ నరసింహా సంఘటన స్థలానికి చేసుకుని పరిశీలించారు. డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సి ఐ రామకృష్ణా రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అందుబాటులో ఉన్న సీసీటీవీ కెమెరాలు పరిశీలించగా రెండవ నిందితుడైన జిల్లేపల్లి సుందర్ మృతిచెందిన బూబా ను తీసుకెళుతూ అనామస్పదంగా కనిపించాడు. దీని ఆధారంగా దర్యాప్తు చేస్తున్న మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో పోలీసు ప్రత్యేక బృందం ఈరోజు ఉదయం 8 గంటల సమయంలో సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద మొదటి నిందితుడు షరీఫ్ ను, రెండవ నిందితుడు సుందర్ అను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేయడం జరిగినది. విచారించగా నేరాన్ని అంగీకరించారు. మోతే గ్రామానికి చెందిన సుందర్, పోలీసు స్టేషన్ కు వచ్చే పంచాయతీలు చేస్తూ మొదటి నిందితుడు షరీఫ్ కుంపరిచయం అయ్యాడు, సుందర్ ద్వారా హత్యకు గురైన నాగులు, బూబా భార్యాభర్తలు షరీఫ్ కు పరిచయం అయ్యారు. ఈ పరిచయం సాన్నిహిత్యం ఏర్పడినది. భూ, నాగులు దంపతులకు షెరీఫ్ 3 లక్షల రూపాయలు ఇచ్చాడు, ఈ డబ్బులు అడిగే క్రమంలో భూబా, నాగులు దంపతులు షరీఫ్ ను బెదిరించగా వీరి అడ్డు తప్పించుకోవాలని పథకం పన్ని రెండవ నిందితుడు సుందర్ సహాయం తో హత్య చేసి పాతి పెట్టాడు.

మోతే గ్రామ శివారు, జాతీయ రహదారి 365 బిబి ఫ్లై ఓవర్ కు సుమారు 200 మీటర్ ల దూరంలో వ్యవసాయ భూమిలో కాళ్ళు కనిపించేలా పాక్షికంగా పాతిపెట్టిన మృతిదేహాలను గుర్తు అవి మోతే మండలం బిక్యతండా కు చెందిన హలవత్ నాగులు అతని భార్య హలవత్ బూబా, వయస్సు: 41 సం,,లు, గుర్తించాము. మృతులు ఇద్దరూ భార్య భర్తలు, వ్యవసాయం మీద ఆధారపడి జీవించే కుటుంభం. వారు వారి స్వగ్రామం బిక్య తండా, మోతే మండలం నుండి వలస వచ్చి ప్రస్తుతం మోతే గ్రామము లో వ్యవసాయ భూమి కౌలు తీసుకొని సాగు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఇద్దరు ఆడ పిల్లలు సంతానం. వారికి పెళ్లిళ్లు అయినాయి. మోతే గ్రామానికి చెందిన జిల్లేపల్లి సుందర్ అను వ్యక్తి కి స్టేషన్ కానిస్టేబుల్ అయిన ఎండి శరీఫ్ కు అతని తో పరిచయం ఏర్పడింది. బూబా -- నాగులు లు మోతే లోనే నివాసం ఉండటం తో వాళ్ళ బిడ్డ, భార్య భర్త ల పంచాయితిలో పోలీస్ స్టేషన్ కు రావటంతో షరీఫ్ కు , బూబా ఉ నాగుల లకు పరిచయం అయింది, సాన్నిహిత్యం ఏర్పడినది. అల్లుడు డబ్బుల కోసం ఇబ్బంది పెడుతున్నాడని డబ్బులు సమకూర్చాలని బూబా- నాగులు ల అబ్యర్థన మేరకు షరీఫ్ సుమారు 3 లక్షల రూ,,లు బూబా నాగులు లకు ఇవ్వటం జరిగింది. తిరిగి ఇచ్చే క్రమములో బూబా నాగులు లు డబ్బులు ఇవ్వకుండా, తిరిగి షరీఫ్ ను ఎట్రాసిటీ కేసులు పెడతాము అని బెదిరిస్తూ ఉండటం తో ఎలాగైనా వారి ఇద్దరినీ చంపేయాలని షరీఫ్ నిర్ణయించుకున్నాడు. వారికి గొర్రెల లోన్ గూర్చి చెప్పి లోన్ కొరకు వారికి కొన్ని గొర్రెలు ఉన్నట్లు నమ్మించాలని, చెకింగ్ కోసం వచ్చినపుడు గొర్రెలు చూపించాలని వాటి కోసం గొర్రెలు ఉన్న వారి ని బ్రతిలాడి, గొర్రెలు శేడ్డులో కాకుండా గ్రామ శివారులో ఉండి వాటికి నీటి వసతి, గొర్రెల ఎరువు వేయటానికి ఒక గుంత ఉండాలని వారిని నమ్మించి తాను అనుకున్న ప్లాన్ ను సుందర్ కు చెప్పగా తాను సరే అనటం తో ఇద్దరు కలిసి తేదీ: 11.08.2026 రోజు రాత్రి మోతే లో కలిసి ఒక పథకం ప్రకారం, ముందుగా షరీఫ్, సుందర్ లు తన మోటార్ సైకిల్ పై నాగులు ను బైక్ మీద ఎక్కించుకొని మోతే గ్రామ శివారు జాతీయ రహదారి 365 ఫ్లై ఓవర్ కు సుమారు 200 మీటర్ ల దూరంలో కమ్మ శ్రీనివాస్ కు చెందిన భూమి వద్ద కు తీసుకెళ్లి నాగులు తో గుంత తీయించే క్రమములో వెనక నుండి గుద బండ తో బలంగా తల పై మోదటం తో అదే గుంత లో నాగులు పడిపోగా అతను చనిపోయాడు అని నిర్ధారించుకొని షరీఫ్ సుందర్ లు శవాన్ని పూడ్చి అక్కడి నుండి వెళ్ళిపోయి, కొంత సేపటి తర్వాత బూబా ను ఫోటో దిగాలని చెప్పి అదే బైక్ పై అదే ప్రదేశానికి నమ్మించి తీసుకెళ్లి ఆమెను కూడా హతమార్చి గుంత తీసి, పాతి పెట్టె క్రమములో మహిళా ఒంటి పై ఉన్న ఆభరణ లు కూడా తీసుకెళ్ళారు.

నిందితుల గుర్తింపు మరియు అరెస్ట్: దర్యాప్తు లో భాగంగా సీసీటీవీ కెమెరాలు పరిశీలించగా, సాంకేతిక ఆధారాలు , సీసీటీవీ ఫుటేజ్ మరియు స్థానికుల సమాచారం ఆధారంగా పోలీసులు నిందితులను గుర్తించి సూర్యాపేట కొత్తగా బస్టాండ్ వద్ద అరెస్ట్ చేసినారు.

దర్యాప్తు లో పారదర్శకత కోసం కేసు ను సూర్యాపేట్ డిఎస్పి, శ్రీ ప్రసన్న కుమార్ గారికి అప్పగించగా ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న ఎండి షరీఫ్ (పోలీస్ కానిస్టేబుల్, మోతే పి.యస్ ) మరియు జిల్లేపల్లి సుందర్ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన గుద బండ, నేరస్తుడు ఏ-1 యొక్క బైక్ , రెండు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించగా నేరాన్ని అంగీకరించడం జరిగింది. వారిని రిమాండ్‌కు తరలించటం జరుగుతుంది.

ఈ కేసులో బాగా పని చేసిన కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, అధికారి సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, స్థానిక ఎస్సై లచ్చిరెడ్డి, సిసిఎస్ ఎస్ఐలు సాయిరాం, హరికృష్ణ, సిసిఎస్ సిబ్బంది బాగా పనిచేశారు అందరికీ రివార్డ్స్ అందించి అభినందించడం జరిగింది.

## పాలిటెక్నిక్ కళాశాలలను యూనివర్సిటీలుగా మార్చొద్దు.

ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్.




**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14::** తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీలుగా మార్చాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ నల్గొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. పాలిటెక్నిక్ కళాశాల నుంచి ఐటీ టవర్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐటీ టవర్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీలుగా మార్చడం వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం విద్యార్థులు, విద్యావేత్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యను బలోపేతం చేయడంతో పాటు కళాశాలల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, మల్లం మహేష్, నల్గొండ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ఏ. సైఫ్, మారుపాక కిరణ్, నాయకులు నవదీప్, ఆదిల్, బిందు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## డిపిఆర్ఓ శ్రీనివాస్ గారి సతీమణి మృతికి టియూడబ్ల్యూజే ఐజేయు నేతల సంతాపం



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14:** డీపీఆర్వో వల్లోజు శ్రీనివాస్ గారి సతీమణి వల్లోజు విజయలక్ష్మి అకాల మరణం చెందడంతో టియూడబ్ల్యూజే ఐజేయు సూర్యాపేట జిల్లా నాయకులు వారి పార్థివదేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీపీఆర్వో శ్రీనివాస్ ని పరామర్శించి, ధైర్యం చెప్పి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, విజయలక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే ఐజేయు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు బత్తుల మల్లికార్జున్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి రెబ్బ విజయ్ కుమార్, సూర్యాపేట పట్టణ ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్ టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా నాయకులు రషీద్ షేక్, యూనియన్ నాయకులు కందుకూరి యాదగిరి, దుస్స చంద్రశేఖర్, సందీప్, రాము తదితరులు పాల్గొన్నారు. విజయలక్ష్మి మృతి పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, డీపీఆర్వో శ్రీనివాస్ గకి మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# చదువుకు చేయూత.. విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

## మానూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి కార్యక్రమం







**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14:** నారాయణఖేడ్ మానూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ప్రెషర్స్ డే కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఒక్కో విద్యార్థికి 12 లాంగ్ నోట్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్య ఎంతో కీలకమని, పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు చదువులో ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, చదువుతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడి, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసి, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు తన వంతు కృషి చేస్తానని, కళాశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్ పాటిల్, నారాయణఖేడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవచారి, రమేష్ చౌహాన్, సర్దార్ నాయక్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల ప్రతిపాదిత స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 14:** అక్బర్‌పేట-భూంపల్లి మండలంలో నూతనంగా నిర్మించనున్న తహసీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవనాల కోసం ప్రతిపాదించిన స్థలాలను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు తహసీల్దార్ కార్యాలయ భవనం, ఎంపీడీవో కార్యాలయం ఎంతో అవసరమని అన్నారు. ప్రతిపాదిత స్థలం అనుకూలంగా ఉందని, సంబంధిత ప్రభుత్వ అనుమతులు పొందిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల ప్రజలకు కార్యాలయాలకు రావడం సులభంగా ఉండేలా, అన్ని వసతులతో కూడిన ఆధునిక భవనాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కిరణ్, నాయకులు నవదీప్, ఆదిల్, బిందు, మాధవి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, గ్రామ గ్రామస్తులు పాల్గొన్నారు.






# ఆ హీరోలాగా చేయాలంటే ఇంకో జన్మ ఎత్తాలి.

తెలుగు సినిమా రంగంలో తనదైన ముద్ర వేసుకున్న సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. మెగాస్టార్ చిరంజీవి కృషి, వారిద్దరి మధ్య ఉన్న వృత్తిపరమైన అనుబంధం గురించి చెప్పుకొచ్చారు. చిరంజీవి అంకితభావం తనను తొలిసారిగా ఎలా ఆశ్చర్యపరిచిందో కోట వివరించారు. మొదటిసారి చిరంజీవిని చూసిన అనుభవం ఆయన మాటల్లోనే ఆసక్తికరంగా ఉంటుంది. రాజమండ్రిలోని అప్సరా హోటల్ దగ్గర, ఒక సాయంకాలం పూట ఒక వరండాలో చిరంజీవి మెడలో హార్టిన్ మార్క్ చైను, చిన్న టాప్ ధరించి, టేప్ రికార్డర్‌లో సంగీతం పెట్టుకుని పిచ్చిగా డాన్స్ సాధన చేస్తూ కనిపించారట. "ఏంట్రా బాబు ఇది" అని అప్పుడు ఆశ్చర్యపోయానని, ఒక ఆర్టిస్ట్ సినిమాలో ఎంత శ్రమపడాలి అనేది అప్పుడే తనకు అర్థమైందని కోట గుర్తు చేసుకున్నారు. ఈ సంఘటన చిరంజీవి అంకితభావానికి నిదర్శనమని కోట శ్రీనివాస రావు అన్నారు. ఒకసారి షూటింగ్ సమయంలో కోట శ్రీనివాసరావు మందు తాగి ఉన్నందుకు చిరంజీవి బహిరంగంగా మందలించిన సందర్భాన్ని కూడా కోట గుర్తు చేసుకున్నారు. "అయ్యా బుద్ధిలేదయ్యా నీకు, ఇంత కెరీర్ ఉన్న వాడివి నువ్వు పాలు కూడా తాగరు అటువంటిది, ఇటువంటిది" అంటూ చిరంజీవి కోప్పడ్డారని గుర్తు చేసుకున్నారు. అది తన అభివృద్ధిని ఆశించి చెప్పిన మాటే తప్ప, వ్యక్తిగతంగా కాదని కోట స్పష్టం చేశారు.చిరంజీవి తనపై చూపించిన ఈ శ్రద్ధ, తన కెరీర్ పట్ల ఆయనకున్న ఆందోళనకు నిదర్శనమని కోట అన్నారు. కోట శ్రీనివాసరావు తన సినీ ప్రస్థానాన్ని "ప్రాణం ఖరీదు" సినిమాతో ప్రారంభించారు. ఈ సినిమాలో చిరంజీవి కూడా నటించారని, అప్పటి నుంచి వీరి మధ్య పరిచయం పెరిగిందని తెలిపారు. ఆ తర్వాత చిరంజీవి "ఖైదీ నెం. 786" సినిమాలో తనను విలన్‌గా ఎంపిక చేయడంలో కీలక పాత్ర పోషించారని కోట వెల్లడించారు. ఈ సినిమాతో చిరంజీవికి విలన్‌గా నటించే అవకాశం లభించిందని, ఆ తర్వాత అనేక సినిమాలలో వీరిద్దరూ కలిసి నటించారని వివరించారు.ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణ, శోభన్ బాబు వంటి మహానటులు ఉన్న కాలంలో కూడా చిరంజీవి తనకంటూ ఒక ప్రత్యేకమైన శైలిని (బాణీ) సృష్టించుకుని అగ్రస్థానానికి ఎదిగారని కోట గుర్తుచేశారు. అందుకే చిరంజీవిని అనుకరించడం ఎవరివల్లా కాదన్నారు. ప్రస్తుత తరం నటుల గురించి మాట్లాడుతూ, తనకు తెలిసినంత వరకు మార్కెట్ పరంగా, ప్రజల్లో గుర్తింపు పరంగా జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ (బన్నీ), మహేష్ బాబు ఉన్నత స్థానంలో ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. చిరంజీవి స్థాయిని అందుకోవడం ఎవరికీ సాధ్యం కాదని ఆయన అన్నారు.



# కాకరకాయ గింజలు చెత్త కావు, ఆరోగ్య ఖజానా.



కాకరకాయ అనగానే చాలా మందికి ముందుగా గుర్తొచ్చేది చేదు. దాని రుచి కారణంగానే పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా చాలా మంది దీనిని తినడానికి ఏమాత్రం ఇష్టపడరు. కానీ ఆరోగ్య నిపుణులు, వైద్యుల దృష్టిలో మాత్రం కాకరకాయను ఒక సర్వరోగ నివారిణి. మధుమేహాన్ని(ఊఖుఎవ్వం) అదుపులో ఉంచడం నుండి జీర్ణక్రియను మెరుగుపరచడం వరకు అనేక రకాల ఆరోగ్య సమస్యలకు కాకరకాయ ఒక అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుంది.చాలా మంది గృహిణులు వంటగదిలో కాకరకాయను ముక్కలుగా కోసేటప్పుడు, దానిలోని గింజలను పనికిరాని చెత్తగా భావించి డస్ట్‌బిన్‌లో పారేస్తుంటారు. గింజలు తినడం ఆరోగ్యానికి మంచిది కాదని కొందరు అంటుంటే, మరికొందరు అవి కడుపునొప్పికి కారణమవుతాయని భయపడుతుంటారు. అయితే ఇందులో ఏది నిజం? మనం కాకరకాయ గింజలను తినవచ్చా? నిపుణులు ఈ విషయంపై ఏమంటున్నారో ఇక్కడ వివరంగా తెలుసుకుందాం.

ఏ గింజలు తినాలి? ఏవి తినకూడదు? మనం గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే.. కాకరకాయ గింజలన్నీ ఒకేలా ఉండవు. మనం ఎంచుకునే కాకరకాయ రకం, దాని పక్వత (పండిన విధానం) బట్టి గింజల ప్రభావం ఉంటుంది. కాకరకాయ తాజాగా, లేతగా (పచ్చగా) ఉన్నప్పుడు దాని లోపల ఉండే గింజలు తెల్లగా మెత్తగా ఉంటాయి. ఇలాంటి లేత గింజలను కూరలో లేదా పులుసులో కలిపి ఉడికించుకుని తినడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు. పైగా ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కానీ, కాకరకాయ బాగా పండిపోయి, లోపలి గింజలు ఎర్రగా మారి, గట్టిపడినట్లయితే వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ తినకూడదు. ఈ గట్టి గింజలు త్వరగా జీర్ణం కావు. ఇవి జీర్ణవ్యవస్థపై భారం పడేలా చేస్తాయి. కొంతమందిలో తీవ్రమైన కడుపు నొప్పి, ఉబ్బరం లేదా ఇతర జీర్ణకోశ సమస్యలకు దారితీస్తాయి. కాబట్టి పండిన గింజలను పారేయడమే ఉత్తమం.

కాకరకాయ గింజల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు: సాధ్యమైనంత వరకు మెత్తటి, లేత గింజలను ఎంచుకుని కూరతో పాటు తినడం వల్ల శరీరానికి అనేక పోషకాలు అందుతాయి.

పీచుపదార్థం : కాకరకాయ గింజలలో ఫైబర్ (పీచుపదార్థం) అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను సులభతరం చేయడమే కాకుండా, మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. బరువు నియంత్రణ: ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల కొద్దిగా తిన్నా కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. దీంతో అతిగా తినడాన్ని నివారించి బరువు తగ్గాలనుకునే వారికి ఇది బాగా సహాయపడుతుంది. రోగనిరోధక శక్తి: ఈ గింజలు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. మధుమేహ నియంత్రణ: కాకరకాయ మాదిరిగానే దీని గింజలలో కూడా రక్తంలో చక్కెర స్థాయిలను అదుపు చేసే కొన్ని అద్భుతమైన సమ్మేళనాలు ఉన్నాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలో వాపులను తగ్గించడంలో కూడా ఇవి కీలక పాత్ర పోషిస్తాయి.

ఎవరు జాగ్రత్తగా ఉండాలి? కాకరకాయ గింజలు ఆరోగ్యకరమైనవే అయినప్పటికీ, అందరికీ ఇవి సరిపడవు. చిన్న పిల్లలు గర్భిణీలకు జీర్ణవ్యవస్థ చాలా సున్నితంగా ఉంటుంది. కాబట్టి వీరు కాకరకాయ గింజలను అధిక పరిమాణంలో తీసుకోకపోవడమే మంచిది. లేదంటే గ్యాస్ట్రిక్ లేదా ఉదర సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. అలాగే, ముందుగానే అజీర్ణం, విరేచనాలు, లేదా ఇతర కడుపు సమస్యలతో బాధపడుతున్న వారు పండిన లేదా గట్టి విత్తనాలను పొరపాటున కూడా తినకూడదు. కాకరకాయ అలెర్జీ ఉన్నవారు లేదా మొదటిసారి తింటున్న వారు మితంగా తీసుకోవాలి. ఏదైనా వికారం లేదా కడుపులో నొప్పి అనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

గమనిక: ఈ వార్తలో అందించిన సమాచారం కేవలం సాధారణ అవగాహన కోసం మాత్రమే. ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న నివేదికలు సాధారణ ఆరోగ్య సూచనల ఆధారంగా ఇది రూపొందించబడింది. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, ఆహారపు అలవాట్లలో కొత్త మార్పులు చేసుకునే ముందు తప్పనిసరిగా మీ వ్యక్తిగత వైద్యుడిని లేదా పోషకాహార నిపుణులను సంప్రదించాలి.

# హెల్తీగా ఉండాలంటే ఈ టిప్స్ పాటించాల్సిందే



సాంకేతిక విప్లవం పుణ్యమా అని ప్రస్తుతం ఇంట్లోనే ఉండి పని చేసే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆఫీసు వాతావరణానికి దూరంగా, మనకు నచ్చిన చోట కూర్చుని పని చేసే వెసులుబాటు ఉన్నప్పటికీ, దీని వల్ల శారీరక శ్రమ తగ్గిపోతోంది. గంటల తరబడి ఒకే చోట కూర్చుని ఉండటం, సమయానికి ఆహారం తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల చాలామంది అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. ముఖ్యంగా బరువు పెరగడం, జీర్ణక్రియ మందగించడం వంటి సమస్యలు వర్క్ ఫ్రమ్ హోమ్ బాధితుల్లో ఎక్కువగా కనిపిస్తున్నాయి. మారుతున్న ఈ జీవనశైలికి అనుగుణంగా మన డైట్‌లో మార్పులు చేసుకోవడం ఇప్పుడు అత్యంత ఆవశ్యకం.

ఆహార రహస్యాలు

మొదటిది 'అట్కిన్స్ డైట్'. దీనిని న్యూట్రిషన్ నిపుణుడు రాబర్ట్ అట్కిన్స్ రూపొందించారు. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక గొప్ప మార్గం. ఇందులో ఏ ఆహార పదార్థాలు తీసుకోవాలో, ఏవి వద్దో స్పష్టమైన జాబితా ఉంటుంది. శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను సమతుల్యం చేయడంలో ఇది కీలకంగా పనిచేస్తుంది. వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల కలిగే అనవసరపు ఆకలిని తగ్గించడానికి ఇది తోడ్పడుతుంది. ఇక రెండవది 'ఆయుర్వేద ఆహారం'. ప్రస్తుత కాలంలో పని ఒత్తిడి వల్ల చాలామంది బరువు పెరుగుతున్నారు. ఈ డైట్ కేవలం ఆహారంపైనే కాకుండా మానసిక స్థితిపై కూడా దృష్టి పెడుతుంది. శరీరంలోని ఎనర్జీలను బ్యాలెన్స్ చేస్తూ తీపి, పులుపు, వగరు వంటి షడ్రుచుల సమ్మేళనంతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం దీని ప్రత్యేకత.

వెజిటేరియన్ డైట్ మరో అద్భుతమైన మార్గం 'వెజిటేరియన్ డైట్'. శాఖాహారంలో ఉండే పీచు పదార్థం (ఫైబర్) జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. గంటల తరబడి కూర్చుని ఉండటం వల్ల కలిగే మలబద్ధకం వంటి సమస్యలను ఇది నివారిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రస్తుత పరిస్థితుల్లో శాఖాహారం తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన శక్తి అందుతూనే బరువు అదుపులో ఉంటుంది. వీటితో పాటు పని మధ్యలో చిన్నపాటి విరామాలు తీసుకుంటూ నీరు పుష్కలంగా తాగడం అలవాటు చేసుకోవాలి. ఆహార నియమాలు పాటిస్తూనే రోజూ కొంత సమయం శారీరక శ్రమకు కేటాయించడం వల్ల వర్క్ ఫ్రమ్ హోమ్ లైఫ్ స్టైల్‌ను మరింత ఆరోగ్యకరంగా మార్చుకోవచ్చు.

# వేప ఆకులే కాదు.. వేప పండుతోనూ బోలెడు లాభాలు!

మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల వచ్చే కాలానుగుణ వ్యాధులను అడ్డుకోవడానికి , శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి వేప పండు ఒక సహజసిద్ధమైన వరంలా పనిచేస్తుంది. ఆయుర్వేదంలో దీనిని సరైన మోతాదులో ఉపయోగించడం వల్ల చర్మ సౌందర్యం మెరుగుపడటమే కాకుండా శరీరం పూర్తిగా శుద్ధి అవుతుంది. వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం, వేప పండును క్రమం తప్పకుండా పరిమిత పరిమాణంలో తీసుకోవడం వల్ల కలిగే ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకుందాం.ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ -- రోగనిరోధక శక్తి పెంపు వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం, వేప పండులో శక్తివంతమైన యాంటీ బాక్టీరియల్ , యాంటీ ఫంగల్ గుణాలు నిండి ఉంటాయి. ఇవి శరీరంలో చేరే హానికరమైన బ్యాక్టీరియా, వైరస్ , ఫంగస్ ప్రభావాలను సమర్థవంతంగా అడ్డుకుంటాయి. అలాగే ఇందులోని యాంటీఆక్సిడెంట్లు శరీర కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఇది శరీర సహజ రోగనిరోధక శక్తిని పసందుగా పెంచి, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుతుంది.వేప పండ్లలో యాంటీ వార్మ్ గుణాలు ఉంటాయి. అంటే పొట్టలో నులి పురుగులు ఉన్నవారు ఈ పండ్లను తింటే ఆ పురుగులు నశిస్తాయి. వేప పండ్లలో ఉండే సమ్మేళనాలు పొట్టలో ఉండే పురుగులను చంపేస్తాయి. దీంతో నులి పురుగుల సమస్య నుంచి బయట పడవచ్చు. పెద్దలకే కాదు ఈ చిట్కా పిల్లలకు కూడా మేలు చేస్తుంది. వేప పండ్లలో యాంటీ మలేరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తీసుకుంటే మలేరియా నుంచి త్వరగా కోలుకుంటారు. ఈ పండ్లలో ఉండే సమ్మేళనాలు మలేరియాకు కారణం అయ్యే క్రిములను చంపేస్తాయి. దీంతో జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. వేప పండ్లలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటుంటే నొప్పులు, వాపులు తగ్గుతాయి. ముఖ్యంగా కీళ్లు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది కడుపు సంబంధిత సమస్యలతో బాధపడేవారికి వేప పండు ఒక మంచి ఔషధంగా పనిచేస్తుందని వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం తెలుస్తోంది. దీనిని నియమితంగా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. ఇది సాధారణ కడుపు నొప్పులు, గ్యాస్ , కడుపులోని నులిపురుగుల సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాకుండా, ఇది కాలేయం , రక్తాన్ని శుద్ధి చేసే ప్రక్రియను మరింత వేగవంతం చేస్తుంది. చర్మ సంరక్షణలో అత్యంత అద్భుతం



ఆయుర్వేద చికిత్సలలో చర్మ వ్యాధుల నివారణకు వేప పండును , దాని గింజల నుండి తీసే నూనెను ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ముఖంపై వచ్చే మొటిమలు, మచ్చలు, తామర , ఫంగల్ ఇన్ఫెక్షన్లను తగ్గించి నిర్మలమైన, ప్రకాశవంతమైన చర్మాన్ని అందించడంలో ఇది అద్భుతంగా సహాయపడుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా చర్మ కణాలు త్వరగా ముడతలు పడకుండా వృద్ధాప్య ఛాయలను ఆలస్యం చేస్తుంది.

ముందస్తు అవగాహన , వైద్యుల సలహా తప్పనిసరి ప్రకృతి ప్రసాదించిన మొక్కలలో వేప పండు ఎంతో ఉపయోగకరమైన వరం అయినప్పటికీ, సరైన అవగాహన లేదా సమాచారం లేకుండా దీనిని నేరుగా సేవించకూడదు. ప్రతి ఒక్కరి శారీరక తత్వం, వయసు , ఆరోగ్య పరిస్థితి వేర్వేరుగా ఉంటాయి. కాబట్టి వేప పండును లేదా దాని రసాన్ని అంతర్గతంగా ఆహార రూపంలో తీసుకునే ముందు ఎల్లప్పుడూ అర్హత కలిగిన ఆయుర్వేద వైద్యులను సంప్రదించి, వారి సూచనల మేరకు సరైన మోతాదును మాత్రమే వాడటం అత్యంత శ్రేయస్కరం.గమనిక: ఈ కథనంలో అందించిన సమాచారం కేవలం సాంప్రదాయ ఆయుర్వేద అధ్యయనాలు , సాధారణ ఆరోగ్య నివేదికల ఆధారంగా మీ అవగాహన కోసం మాత్రమే ఇవ్వబడింది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.